

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
ఆదివారం | అక్టోబర్ 29 2023 | www.navatelangana.com

నేను ఎలక్షన్లలో పోటీ చేయను

- మాజీ మంత్రి బీజేపీ నేత బాబూమోహన్...

వివరాలు 3వ పేజీలో...



మేడ్చల్ నుంచి మల్లారెడ్డిని తరిమి కొట్టడం ఖాయం



- మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ విజయం కోసం కార్యకర్తలు నిరంతరం కష్టపడాలి

వివరాలు 8లో

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించాలి



- సీజ్‌చేసిన నగదు జిల్లా ఫిర్యాదుల కమిటీ ఆధ్వర్యంలో విడుదలకు చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. శనివారం ఉదయం తన ఛాంబర్‌లో ఎం.సీ.సీలో ఎన్నికల వ్యయం పై సమీక్షించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... జిల్లాలో ఏర్పాటు చేసిన ఎఫ్.ఎస్.టీ టీమ్‌లు, పోలీస్ శాఖ సీజ్ చేసిన మొత్తం జిల్లా ఫిర్యాదుల కమిటీ ద్వారా విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువ మొత్తంలో నగదు పట్టుకున్న దానిని ఆదాయ పన్ను శాఖకు అప్పగించాలన్నారు. ఆ శాఖ అధికారులు నగదును విడుదల చేసినా తిరిగి ఆ మొత్తాన్ని జిల్లా ఫిర్యాదుల కమిటీ ద్వారానే విడుదల చేయాలని భారత ఎన్నికల కమిషన్ ఎస్.ఓ.పీ జారీ చేసినట్లు తెలిపారు. వివిధ నిఘా బందాలు సీజ్ చేసిన మొత్తం నియోజకవర్గాల వారీగా నివేదిక అందజేయాలని ఎంసీసీ నోడల్ అధికారిని ఆదేశించారు. సీజ్ చేసిన మొత్తంలో జిల్లా ఫిర్యాదుల కమిటీ విడుదల చేసిన మొత్తం వివరాలు అందజేయాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ లొకేషన్‌లను గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ని గుర్తించారో వాటిని పునరాలోచించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు మరో సారి వల్నరబుల్ లొకేషన్‌లను గుర్తించాలన్నారు. నవంబర్ 3 నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారీ బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్యా, అదనపు పోలీస్ కమిషనర్ లా అండ్ ఆర్డర్ విక్రమ్ సింగ్ మాన్, ఈ.వీ.డీ.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీలపై బీజేపీది కపట ప్రేమ

- బీసీ ప్రధాని ఉండి బీసీ కుల గణన చేయలేని దుస్థితి
- మహిళా బిల్లుల్లో ఓబీసీ మహిళా కోటా లేదు
- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీసీలను మోసం చేయడానికి, బీసీల ఓట్లను దండుకోవడానికి బీజేపీ, బీసీ సీఎం పేరుతో మరోసారి కుట్రలు పన్నుతుందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి, బీసీ ప్రధాన మంత్రి ఉండి తొమ్మిదేండ్లుగా బీసీ కుల గణన చేపట్టలేదన్నారు. బీజేపీకి బీసీల మీద నిజమైన ప్రేమ ఉంటే బీసీ కుల గణన ఎప్పుడో చేపట్టేదన్నారు. మిగతా 11లో...

లెక్కలేని నగదు సీజ్



- ఎక్కడికక్కడ చెక్‌పోస్టుల ఏర్పాటు
- ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తున్న పోలీసులు, స్క్వాడ్ బృందాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి పోలీసులు, ప్రత్యేక స్క్వాడ్ బృందాలు నగరంలో తనిఖీలను విస్తృత్తం చేశారు. ఎక్కడికక్కడ చెక్‌పోట్‌లను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కోట్లాది రూపాలయల నగదు, మిగతా 11లో...

ఘనంగా ఐటీ టీవీ గ్లోబల్ మీడియా బిజినెస్ స్కేల్ అప్ అవార్డ్స్

- అట్టహాసంగా టీ-హబ్ వేదిక
- ప్రతిభ కనబర్చిన 100 మందికి అవార్డుల అందజేత
- ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సమస్త సాంకేతిక ప్రపంచాన్ని కండ్ల ముందుంచుతున్న ఐటీ టీవీ గ్లోబల్ మీడియా నిర్వహించిన ఐటీ టీవీ గ్లోబల్ మీడియా బిజినెస్ స్కేల్ అప్ అవార్డ్స్, కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్ పో గ్రాండ్‌సక్సెస్ అయ్యింది. నగరంలోని టీ హబ్ వేదికగా అట్టహాసంగా జరిగింది. ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయే శ్ రంజన్, సినీ నటులు సుమన్, మురళీ మో హన్, అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మెన్ మురళి జనంపల్లి, ఐటీ టీవీ అండ్ క్వాలిటీ థాట్ చైర్మన్ రమణ భూపతి, ఐటీ టీవీ సీఈవో తోట రామకష్ణ, ఐకాన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ క్రిష్ చింతలూరి, ఐటీ, మీడియా, వ్యాపార రంగ ప్రముఖులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మా ట్లాడుతూ జీవితంలో విజయం సాధించిన వారి నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంద న్నారు. ఆంట్రాప్రెన్యూర్స్ జాబ్ క్రియేటర్స్ అని చెప్పారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వ హించిన ఐటీ టీవీ గ్లోబల్ మీడియాను అభినందించారు.

నాలుగు ప్యానల్ డిస్కషన్స్

ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగు ప్యానల్ డిస్కషన్స్ నిర్వహించారు. డిస్ రప్షన్ ఇన్ ఐటీ, టాలెంట్ డెవలప్‌మెంట్, ఎడ్ టెక్, క్యాంపస్ టూ కార్పొరేట్ అనే అంశాలపై ఎక్స్‌పర్ట్స్ విలువైన సూచలు చేశారు. ఆ తర్వాత అవార్డుల ప్రదానోత్సవం గ్రాండ్‌గా జరిగింది. మొదటగా వివిధ మీడియా సంస్థల్లో పని చేస్తున్న వారికి పుస్కారాలను ప్రదానం చేశారు. ఆ తర్వాత బిజినెస్‌ను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లిన పారిశ్రామికవేత్తలు, ఇతర రంగాల వారిని సత్కరించారు. అనంతరం వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబర్చిన వారికి ఐటీ టీవీ అవార్డులను అందజేశారు.

హైబీపీ, మధుమేహం, పొగాకుతో స్ట్రోక్ ముప్పు



- స్ట్రోక్ వచ్చిన ఏడాది తర్వాత కూడా రీహాబిలిటేషన్‌తో ఊరట
- ఉచ్ఛ్వాస్ ట్రాన్సిషనల్ కేర్ వ్యవస్థాపక చైర్మెన్ డాక్టర్ అంబటి రాం పాపారావు
- నేడు అంతర్జాతీయ స్ట్రోక్ డే

వివరాలు 8లో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | అక్టోబర్ 29, 2023 | www.navatelangana.com

నాంపల్లి మండల నాయబ్ తహసీల్దారుగా డి.హారిక



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నాంపల్లి మండలం నాయబ్ తహసీల్దార్‌గా డి.హారిక ఇటీవలే బాధ్యతలు చేపట్టారు. శనివారం నాంపల్లి మండల కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ధృవీకరణ పత్రాలను పరిశీలించి ధ్రువ పత్రాలను జారీ చేస్తు న్నామన్నారు. దరఖాస్తు దారులు మీ సేవ ద్వారా సర్టిఫికెట్లను పొందవచ్చని తెలిపారు.ధృవీకరణ పత్రాల జారీలో ఎలాంటి జాప్యం లేకుండా దరఖాస్తుదారుల కు ధృవీకరణ పత్రాలను జారీ చేస్తున్నామని చెప్పారు.

ముషీరాబాద్ టికెట్‌ను వినయ్‌కు కేటాయించాలి

- పద్మశాలి సంఘం నాయకుల డిమాండ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ బీజేపీ టికెట్‌ను వినయ్ కుమార్ కేటాయించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్‌రెడ్డి, ఎంపీ డా"కె లక్ష్మణ్‌ను కోరారు. ప్రజా పద్మశాలి సంఘం ముషీరాబాద్ ఆధ్వర్యంలో శనివారం అశోక్ నగర్‌లోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పద్మశాలి సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కత్తుల సుదర్శన్, చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు చిక్కా దేవదాస్, పద్మశాలి ప్రజా సంఘం ముషీరాబాద్ అధ్యక్షుడు తలకొక్కుల సంజీవ కుమార్ హాజరై మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం 55 వేలకు పైగా పద్మశాలిలు అత్యధిక జనాభా కలిగి ఉన్నారని, ఈ సామాజిక వర్గానికి చెందిన వినయ్ కుమార్‌కు బీజేపీ అభ్యర్థిగా ప్రకటిం చాలన్నారు. ఇప్పటికే టికెట్ల కేటాయింపు విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో పద్మశాలికు మోసం చేశాయని మండపడ్డారు. బిజెపి పార్టీ పద్మశాలిలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ముషీరాబాద్ పద్మశాలి సంఘం కోశాది. కారి పాచి కంటి నాగమూర్తి, సంఘం నాయకులు చెరుపల్లి గణేష్, బల్ల ప్రశాంత్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్

- బీసీని సీఎంగా ప్రకటించిన పార్టీకే బీసీల సంపూర్ణ మద్దతు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బీసీల వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్ పార్టీనేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విమ ర్శించారు.శనివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు 60అసెంబ్లీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.బీసీలకే సీఎం పీఠం ఇస్తామని అమిత్ షా ప్రకటించ డాన్ని తాము స్వాగ తిస్తున్నా మన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోడీ, అమిత్ షాకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. బీసీ అభ్యర్థిని సీఎంగా ప్రకటించిన పార్టీకే బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుంద న్నారు.బీసీ సీఎం ప్రధాన ఎజెం డాగా పోరాటం కొనసాగిస్తున్నామన్నారు. బీసీల తల రాతలు మారాలంటే బీసీ సీఎం కావాలని, రాజ్యా ధికారం ఎజెండాతో ముం దుకెళు న్నామని, బీఆర్ఎస్ పార్టీకి దమ్ముంటే బీసీని సీఎం చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులు, డిప్యూటీ సీఎం పదవి కూడా బీసీ లకు ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ బీసీ వ్యతిరేక పార్టీ అని, బీజేపీని బీసీలు విశ్వసిస్తున్నారన్నారు.ఈ సమావేశంలో బీసీ నాయకులు కుందారం గణేశాచారి, సింగం నగేష్ గౌడ్, దుర్గయ్య గౌడ్, విక్రమ్ గౌడ్, మహేశ్ యాదవ్, శ్యామల, దేవిక, జం గయ్య యాదవ్, గూడూరు భాస్కర్, రాజేష్,సాయితేజ, అరవింద్ కుమార్ పాల్గొన్నారు.

'కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడిస్తాం

- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దళిత జాతుల ఐక్యతకు విఘాతం కలిగిస్తూ గొడ్డలి పెట్టులా తయారు అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రధానంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని కొడంగల్ లో చిత్తుగా ఓడిస్తామని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో నిందితుడైన రేవంత్ రెడ్డి ఓటమికి తమ పార్టీ తీవ్రంగా కృషి చేస్తామని, కొడంగల్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థి విజయానికి ఎన్నికల ప్రచారం చేస్తామన్నారు.తెలంగాణ ఎన్నికల్లో పటేల్, రెడ్డి సామాజిక వర్గం పొలిటికల్ పవర్‌ను హస్తగతం చేసుకోవడానికి తహతహలాడుతున్నారని విమర్శించారు. వీరు గెలిస్తే దళిత జాతిని తీవ్రంగా అణిచి వేస్తారని దళితుల భవిష్యత్తును దెబ్బ కొడతారని తెలి పారు. రెడ్డిల ఆధిపత్యాన్ని ఈసారి దళిత బహుజన జాతులు అడ్డుకుంటారన్నారు.ఈ ఎన్నికలలో దళిత బహుజన స్వతంత్ర ప్రజా స్వామిక శక్తిలే రాజకీయ ప్రత్యామ్నాయంగా నిలవ బోతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారం సాధి స్తుందని కాంగ్రెస్ రెడ్డి నాయకత్వం పగటి కల లు కంటున్నారని పేర్కొన్నారు.తెలంగాణలో దొరలు, పటేల్ దోపిడీ కులాల రాజకీయ ఆధిపత్యం అడ్డుకోకపోతే దళిత బహుజన సమాజానికి భవిష్యత్ లేదని, బానిసత్వం తప్పదని సూచించారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వేదవృత్, ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్, అసెంబ్లీ ఎన్నికల కమిటీ చైర్మన్ డాక్టర్ వి.ఎల్.రాజు, డిప్యూటీ చైర్మన్ జె.ఎన్.రావు, కో-ఆర్డినేటర్స్ దేవునూరి శ్రీని వాసు, ఎండి.హుస్సేన్, చిప్పరి కరుణాకర్, సుబ్బారావు,మద్దెలప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు..!

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అభివృద్ధిచేసిన బీఆర్ఎస్‌ని మరోసారి ఆదరించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ఇంటికి పాదయాత్ర నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్య ఉన్నా అండగా ఉండి పరిష్కరి స్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బస్తీలలో పర్యటించి కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం మేకలమండి ప్రభుత్వ పాఠశాల వద్ద ప్రజలతో మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా గ్యాస్ సిలిండర్‌ను రూ.4 వందలకే అందిస్తామని, రేషన్ సన్న బియ్యం పం పిణీ, ఆడపిల్ల పెండ్లికి రూ.1లక్షల ఆర్థిక సహాయం, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.15 లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చన్నారు. అర్హులైన వారికి దళితబంధు పథకం, ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. నగరంలో మరో లక్ష డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి సొంత ఇల్లు లేని వారందరికీ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, నాయకులు మిరియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులతో భవన నిర్మాణాలు చేపట్టాలి

- జీహెచ్ఎంసీ గోషామల్ సర్కిల్ -14 ఏసీపీగా సయ్యద్ నయీదుద్దీన్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

పట్టణ పరిధిలో నిర్మించే భవనాలకు అనుమతులు తీసుకోవాలని గోషామహల్ జీహెచ్ఎంసీ 14వ సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ సయ్యద్ సయీదుద్దీన్ తెలిపారు. జీహెచ్ఎంసీ సర్కిల్-14 అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా ఇటీవలే సయ్యద్ సయీదుద్దీన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోషామహల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాం తాల్లో పర్యటించానన్నారు. నూతన భవన నిర్మాణాలు చేపట్టే వారికి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచిం చారు. అనుమతులు తీసుకొని వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు చట్టపరంగాచ`ర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మహేందర్‌కు టికెట్ కేటాయించాలి

- తెలంగాణ ఉద్యమకారులు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



తెలంగాణ ఉద్యమ నేత ఆర్.వి మహేందర్ కు గోషామహల్ బీఆర్ఎస్ టికెట్ కేటాయించాలని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి నాయకులు సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు ఈ మేరకు శనివారం ఎస్ కే గార్డెన్ లో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి సమావేశంలో గోషామహల్ బీఆర్ఎస్ టికెట్ ఆర్ వి మహేందర్ కుమార్ కు కేటాయించాలని ఉద్యమ కారులంతా ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానం చేశారు. తీర్మానాన్ని సీఎం కేసీఆర్, మంత్రి కేతారక రామారావు లకు సమర్పించనున్నట్లు వెల్లడిం చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి నాయకులు రూబీ స్టీవెన్సన్, గంధం రాములు, కాచం సత్య నారాయణ, ఆర్వి మహేందర్ కుమార్ , వెంకన్న, ఎర్రోజు శ్రీనివాస్, కోట్ల సువర్ణ, పాల్గొన్నారు.

జోరుగా మాగంటి ప్రచారం



నవతెలంగాణ-మెహదీపట్నం

జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ షేక్‌పేట డివిజన్‌లో శనివారం జోరుగా ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని శివాజీ నగర్, వినోభా నగర్ దత్తాత్రేయ నగర్, ఐక మాత్య నగర్‌లో గులాబీ శ్రేణులతో గల్లి గల్లి తిరుగుతూ తనకు ఓటు వేయా లని ప్రజలను అభ్యర్థించారు.

ఈ కార్యక్ర మానికి భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు దుర్గం ప్రదీప్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ సజ్జాద్ హుస్సేన్, శివాజీ నగర్ అధ్యక్షుడు బాలకృష్ణ, సుభాష్ మల్లేష్ ,శ్రీనివాస్, వినోభా నగర్,రమేష్, దత్తాత్రేయ నగర్, మధు, శ్రీనాథ్, రాజశ్రీ, ఐక్య మత్యనగర్ , కుమార్, మహేష్, కృష్ణ, డివిజన్ నాయకులు వీరేష్,ఎల్లేష్ మహిళా అధ్యక్షురాలు పార్వతి, ఉపాధ్యక్షురాలు సరస్వతి, సునీత, రమేష్, పరమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన బోనం వీరబాబు

నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలోని మల్లి కార్జుననగర్‌కు చెందిన బోనం వీరబాబు శని వారం బీఆర్ఎస్ చేరారు. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఉన్న ఆయన ఆ పార్టీకి రాజీనామా చేశారు. శనివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో వీరబాబుకు గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | అక్టోబర్ 29, 2023 | www.navatelangana.com

కుటుంబ పాలనతో ప్రజలు విరక్తి..

● కాంగ్రెస్ అభ్యర్థి ఆదం.సంతోష్



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ శనివారం వారాసిగూడ కౌసర్ మసీద్, దగ్గర ముస్లిం సోదరులను కలిసి తన గెలుపుకు కై మద్దతు కోరినారు. అదే విధంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ ఈసారి కాంగ్రెస్ పార్టీ గెలుపుకై తమ వంతు కృషి చేస్తామని అభ్యర్థికి హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్, ఇక్కడ ఎమ్మెల్యే పద్మారావు కుటుంబ పాలనలో ప్రజలు విరక్తి చెందారన్నారు. స్థానికుడైన తనకు అవకాశం ఇచ్చారని అన్ని వర్గాలు ఆదరించాలని కోరారు.

నేను పోటీ చేయను..

● మాజీ మంత్రి బీజేపీ నేత బాబూమోహన్...

నవతెలంగాణ-బంజారా హిల్స్



ఆత్మాభిమానం దెబ్బతినడం వల్లనే పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నానని మాజీ మంత్రి బీజేపీ నేత బాబూమోహన్ అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వేళ వివిధ పార్టీల్లోని అసంతృప్తులు వేరే పార్టీల్లో చేరుతున్నారు. టికెట్ ఆశించి భంగపడిన నేతలు పార్టీకి రాజీనామా చేసి ప్రత్యర్థి పార్టీల్లో చేరడానికి సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే, ఇప్పటికే పలువురు నేతలు పార్టీలు మారి వారి బెర్తులు ఖరారు చేసుకొని తమ అనుచరులతో సమావేశాలను నిర్వహిస్తున్నారు.భవిష్యత్తు కార్యాచరణపై సమాలోచనలు చేస్తున్నారు. ఈ పరిస్థితి అన్ని పార్టీల్లోనూ నెలకొంది. అయితే మాజీ మంత్రి,బీజేపీ నేత బాబూమోహన్ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయవద్దని నిర్ణయం తీసుకున్నట్లు బాబూ మోహన్ తెలిపారు. ఎన్నికలు,పార్టీ ప్రచారాలకు దూరంగా ఉంటానని అధిష్టానం నిర్ణయం మేరకు పార్టీకి కూడా రాజీనామా చేస్తానని శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన కుమారుడికి టికెట్ ఇస్తున్నట్లు ప్రచారం చేసి తమ మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నరాని ఆవేదన వ్యక్తపరిచారు. అర్హులకే టికెట్ ఇవ్వాలని బీజేపీ పెద్దలను తాను కోరుతున్నానన్నారు. పార్టీలో తనకు చాలా అవమానాలు జరిగాయన్నారు. ఆత్మాభిమానం దెబ్బ తినడం వల్లనే పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ డిప్యూటి సీఎం దామోదర రాజనర్సింహ పోటీ చేస్తుండగా,బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ బరిలో ఉన్నారు. బీజేపీ మాత్రం బాబూమోహన్ కుమారుడు ఉదయ్ బాబూమోహన్ పేరు బీజేపీ అధిష్టానం పరిశీలిస్తుందని ప్రచారం మాత్రమే జరుగుతోంది కానీ ఆ పార్టీ నేత బాబూమోహన్ కూ మాత్రం ఏ సమచారం లేదంట ఇదే విచిత్రం...

రాష్ట్రంలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే

● 150 డివిజన్‌లో నందిత పాదయాత్ర



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత 150వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరితో కలిసి పాదయాత్రను నిర్వహించారు. డప్పు దరువులతో ఢంకా బజాయించి పాదయాత్రను మొదలుపెట్టారు. 150వ డివిన్ పరిధిలోని సెకండ్ బజార్, చాపల్ బాయి, కుమ్మరిగూడ, శివాజీ నగర్, కోనేరు వీధిలో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ, ఓట్లను అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో కంటోన్మెంట్ బరిలో తాను కంటోన్మెంట్ నియోజకవర్గ అభివద్ధి కోసం శక్తివంచన లేకుండా క్రుషి చేస్తానన్నారు. రాష్ట్రంలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సేనని, కాబట్టి కంటోన్మెంట్ లోనూ గులాబీజెండాను గెలిపించాలన్నారు.ఈ పాదయాత్రలో సీనియర్ నాయకులు ఆకుల హరి, నర్సింహ్మా ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకురాలు నివేదితతో పాటు పార్టీ నేతలు చిన్న, అజయ్, శేఖర్, భవాని, అనిత, సువర్ణ, పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళా నేతలు, యువ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదు



నవ తెలంగాణ-బంజారా హిల్స్

10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇప్పటివరకు ప్రజలకిచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే అభ్యర్థి పి,విజయ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర్ నగర్ డివిజన్ పరిధిలోని సుక్ దేవనగర్, గాంధీపుర బస్తీల్లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ విజయ రెడ్డి మాట్లాడారు. మూడు ప్రశ్నలు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు విస్మరించారో సమాధానం చెప్పాలని సవాలు విసిరారు. 1) గత పది సంవత్స రాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో నివసించే ప్రతి ఒక్కరి పైన సుమారు 1 లక్ష 50 వేల రూపాయలు అప్పు చేసి పెట్టిందన్నారు. 2) ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బి.ఆర్.ఎస్ పార్టీ అప్పుల రాష్ట్రంగా తయారు చేసిందని, నోరు తెరిస్తే అన్ని అబద్ధాల హామీలు అబద్దాల మాటలు బిఆర్ఎస్ వాళ్ల మాట్లాడుతున్నారని విమర్శించారు. 3)ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని,పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని ఆమె గుర్తు చేశారు. గౌరవ పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ, తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీల కరపత్రన్ని అమలు చేయడం విషయాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజా యాత్రలో అగ్రగామీగా దూసుకుపోతున్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్ ఎస్కే షరీఫ్,డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రొ.హెచ్‌వి మృతి.. పలువురు నివాళులు

నవ తెలంగాణ-ఓయూ



కేరళ కాసర్‌గోడ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రస్తుత వీసీ, ఓయూ విశ్రాంత అధ్యాపకులైన ప్రొ.హరిపురం వెంకటేశ్వర్లు శనివారం తెల్లవారు జామున నగరంలో ఒక ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.తార్నాక లోని అయిన నివాసంలో పలువురు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. విద్యారంగానికి తీరని లోటని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.ఆర్.లింబాద్రి, ఓయూ వీసీ ప్రొ. రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీ నారాయణ, కామర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీరాములు అన్నారు. మాజీ వీసీలు ప్రొ. రామ చంద్రము, సత్యనారాయణ, పియు వీసీ ప్రొ. రాథోడ్, ప్రొ.గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రవి కుమార్, అప్పారావు, చెన్నప్ప, ఫ్యాట్రిక్, రిజిస్ట్రార్లు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థు లు, నివాళుల అనంతరం ఆయన అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు

కేసీఆర్ పతనం ఓయూ నుండే ప్రారంభం..

నవ తెలంగాణ-ఓయూ



కేసీఆర్ ప్రభుత్వ పతనం ఓయూ ఆర్ట్స్ కళాశాల నుంచే ప్రారంభమైందని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఆర్ట్స్ కళాశాల ఎదుట శనివారం మీడియాతో ఆయన మాట్లాడారు. మంత్రి కేటీఆర్ తెలంగాణ ప్రజలకు కర్ణాటక మోడల్ కావాలా తెలంగాణ మోడల్ కావాలా అని నిర్ణయించుకోవాలని విసిరిన సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామని, ఆర్ట్స్ కళాశాల నుంచి బస్ ఏర్పాటు చేస్తామంటూ కేటీఆర్ మాతో కర్ణాటక రాష్ట్రానికి రావాలని డిమాండ్ చేశారు. అదే బస్‌లో మేడిగడ్డ, కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కర్ణాటకకి వెళదాం సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. మంత్రి కేటీఆర్‌కు ఓయూకి వచ్చి విద్యార్థులను ఎదుర్కొనే దమ్ముందా అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇచ్చామని కేటీఆర్ చెపుతున్నారు. అదే నిజమైతే బహిరంగ చర్చకు రావాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి డా.రియాజ్, సత్య నారాయణ, ఎన్ఎస్‌యుఐ వెంకట్ నాయక్, టీఎస్పీ జాక్ అధ్యక్షుడు వలిగొండ నరసింహ, చైర్మన్ చంద్రశేఖర్, శ్రీధర్ రెడ్డి, ఇంద్ర నాయక్, విద్యార్థులు, పాల్గొన్నారు.

నోటీసులు కక్ష సాధింపు చర్య

నవతెలంగాణ-బేగంపేట్



రాంగోపాల్ పేట్ డివిజన్‌లో తమ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి పోలీసులు జిహెచ్ఎంసి అధికారుల అంటూ కొందరు వచ్చి తక్షణమే బంద్ చేయాలని చెప్పడం దారుణమని రాంగోపాల్ పేట్ డివిజన్ అధ్యక్షుడు మలికర్జున్ అన్నారు. రాంగోపాల్ పేట్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మల్లికార్జున్ మాట్లాడుతూ.. తమ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గత ఆరు నెలల నుండి పనిచేస్తుందని తెలిపారు. గత రెండు రోజుల్లో తమ పాదయాత్రకు వచ్చిన స్పందనతో ఉలిక్కిపడిన అధికార పార్టీ నాయకులు తమ అధికారాలను దుర్వినియోగం చేసి తమ పార్టీ కార్యాలయం పై పోలీసులను పంపించారని ఆరోపించారు. స్థానిక నాయకురాలు ఉష మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలో పాల్గొన్న తన ఇంట్లో పోలీసులు సోదాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పార్టీ కార్యాలయ మూసివేయాలని హుకుం జారి చేయడం ఏంటని ప్రశ్నించారు.

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | అక్టోబర్ 29, 2023 | www.navatelangana.com

గోరంట్ల మాధవ్‌కు మతి భ్రమించింది.. : వల్లారపు శ్రీనివాస్



నవతెలంగాణ-ఓయూ

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్ఆర్‌సీపీ ఎంపి గోరంట్ల మాధవ్‌కి మతి భ్రమించిందని ఆయనను మెంటల్ హాస్పిటల్‌లో వైద్యులకు చూపించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తెలుగు దేశం పార్టీ సికింద్రాబాద్ ఇంఛార్జ్ వల్లారపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో ఆయన ప్రవర్తిస్తున్న తీరు ప్రజా స్వామ్యానికే మాయని మచ్చలా ఉందన్నారు. మాధవ్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోక పోతే తెలుగుదేశం పార్టీ తగిన బుద్ధి చెపుతుందని శనివారం బౌద్ధనగర్‌లో తన నివాసంలో విలేకరుల సమావేశంలో హెచ్చరించారు. చంద్రబాబుని విమర్శించే స్థాయి ఆయనకు లేదన్న విషయం తెలుసుకోవాలన్నారు. నిజాయి కి సంకెళ్ల వేసి నేటికి 50 రోజులు అయినా కూడా ఎలాంటి ఆధారం చూపలేకపోయారు. చంద్రబాబు జైల్‌లో ఎందుకుండాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

ప్రజలను ఓట్లు అడిగే హక్కు మాకే ఉంది

- పురోగతి ప్రస్థానంలో సికింద్రాబాద్‌ను నడిపాము
- డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గం లోని తార్నాక డివిజన్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మా రావు గౌడ్ శనివారం ఇసుక బావి, వినోభానగర్, నఫీజ్ గార్డెన్స్, అర్యనగర్, లక్ష్మి నగర్, లాలాపేట ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో కలిసి పాదయాత్ర ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ 50 సంవత్సరాల్లో చేపట్టని పనులను తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పూర్తి చేశామని, గత పాలకులు పట్టించుకొనే సమస్యలను బీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో పరిష్కరించామని పద్మారావు గౌడ్ అన్నారు.శనివారం పద్మారావు గౌడ్ నిర్వహించిన ఎన్నిక ప్రచార కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. వివిధ బస్తీలు, కాలనీల్లో ప్రజలు నీరాజనాలు పలికారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రయోజనం కలిగిందని పేర్కొంటూ పెద్ద సంఖ్యలో స్థానికులు పద్మా రావు గౌడ్‌కు మద్దతు తెలిపి సత్కరించారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తో పాటు కార్పొరేటర్లు రాసురి సునీత రమేష్, సామల హేమ, కంది శైలజ, బీఆర్ ఎస్ యువ నేతలు కిషోర్ కుమార్, కిరణ్ కుమార్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, బీఆర్ ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, నేతలు కంది నారాయణ, కరాటే రాజు, తార్నాక డివిజన్ నాయకులు సునీల్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్,వేణు గోపాల్ రెడ్డి, మధుకర్, స్టాలిన్,నాగేశ్వరావు గౌడ్,నాగరాజు గౌడ్ కార్య కర్తలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన కోడళ్ళు కూడా ఇంటింటికీ తిరుగుతూ అందరినీ ఆకట్టుకున్నారు. ప్రజలను వారు ప్రేమగా పలకరిస్తూ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయ్యాలని అభ్యర్థిస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు.

సేవకు మారుపేరు ఆర్యవైశ్యులు..

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్



సేవకు మారు పేరు ఆర్యవైశ్యులు అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ఆర్యవైశ్య ప్రముఖుల సమావేశంలో మాట్లాడారు. వాసవి క్లబ్ ఇతర సంస్థల ద్వారా వైశ్యులు నిర్వహించే సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఆర్యవైశ్యులకు రాజకీయంగా అధిక ప్రాధాన్యత కల్పించింది బిఆర్ ఎస్ పార్టీయేనని చెప్పారు. ఎమ్మెల్సీ ఎమ్మెల్యే,, కార్పొరేషన్ చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్ లుగా ఆర్యవైశ్యులకు అవకాశం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలోని బల్కంపేట, ఉజ్జయినీ మహంకాళి ఆలయం, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ తదితర ప్రధాన ఆలయ కమిటీలలో ఆర్యవైశ్యులకు ప్రాతినిధ్యం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే నెల 9న తాను సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు మీకు అన్ని విధాలుగా అండగా ఉన్న తనకు నవంబర్ 30న జరిగే ఎన్నికలలో మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సోమా ఆనంద్, ఐతా రాములు, జగదీష్, వెంకటనారాయణ, నాగమణి, యాదగిరి, భాస్కర్, శిరీష, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ కాంగ్రెస్‌లో నిరసన గళం..

- ఇతర పార్టీలకు వలస వెళ్లనున్న సీనియర్ నాయకులు..

నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్ పార్టీ ఈసారి కంటోన్మెంట్ నియోజకవర్గ టికెట్ సీనియర్లకు కాదంటూ గద్దర్ కుమార్తె వెన్నెలకి ఇవ్వడంతో ఆ పార్టీలో సీనియర్ నాయకులంతా నిరసనతో ఉన్నారు. పలువురు సీనియర్ నాయకులు ఇతర పార్టీలకు వలస వెళ్లే సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ నాయకుడు డిపి దేవేందర్ టికెట్ ఆశించి తనకే వస్తుందన్న ధీమాతో ఉండగా రెండో జాబితాలో గద్దర్ కుమార్తెకు ప్రకటించడంతో దేవేందర్ ఇతర పార్టీలకు వలస వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అదే విధంగా టికెట్ ఆశించిన అల్వాల్ మాజీ చైర్మన్ జీవన్, సీనియర్ నాయకుడు ఉద్యమకారుడు పిడిమర్తి రవి, నర్సింహన్, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ కూడా టికెట్ ఆశించారు. అయితే కాంగ్రెస్ పార్టీ కనీసం ప్రాథమిక సభ్యత్వం కూడా లేని గద్దర్ కుమార్తె వెన్నెలకు కేటాయిం చడంతో సీనియర్ నాయకులంతా పార్టీ వీడే ప్రయత్నాలు చేస్తున్నారు.శ్రీ గణేష్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ గణేష్ కూడా నిరసనకు గురై ఇతర పార్టీలోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయని తన అనుచరులు చెబుతున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటారా లేక ఇతర పార్టీకి వెళ్తారా అన్న విషయం మరో రెండు రోజుల్లో క్లారిటీ ఇస్తారని ఆయన అనుచరులు అంటున్నారు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత మాత్రం గెలుపు తనదేనని ప్రచారంలో దూసుకుపోతున్నారు.

నాఫ్స్ ఆజా కల్ట్ కలెక్షన్ షురూ..



నవతెలంగాణ - బంజారా హిల్స్

ఫ్యాషన్ ప్రపంచంలో అద్భుతమైన కలెక్షన్ ను నాఫ్స్ ద్వారా రిజ్వాన్, షమ్న 'ఆజా కల్ట్' కలెక్షన్ నీ షురూ చేశారు.ఈ తరహా ఫ్యాషన్ షో మొఘల్, మిడిల్ ఈస్ట్ ఆర్కిటెక్చర్ వైభవాన్ని తీసుకుకొచ్చే కలెక్షన్‌గా దీన్ని అభివర్ణించవచ్చని వారు తెలిపారు. సందర్భంగా రిజ్వాన్, షమ్న మాట్లాడుతూ... 'కల్ట్' ప్రకృతిలోని నిర్మలమైన వైభవాన్ని ప్రతీరుపం మాస్ గ్రీన్, ఫ్యూటర్ గ్రే, డస్టీ బాదం, సాల్మన్ బ్లష్‌లు నాఫ్స్ సిగ్నేచర్ క్లాసిక్ న్యూట్రల్స్ ఆఫ్ ఐవరీ, డికేడెంట్ క్రీమ్‌లు, టాన్‌లతో మిళితం అవుతాయన్నారు. చేతితో వేసిన రంగులు షిబోరి అల్లికలతో కలవనీ సిటీ ఆఫ్ పర్ల్స్'లో ఫ్యాషన్ పై ఆసక్తి ఉన్న వారి కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. ఇది తరాలకు మించిన భావోద్వేగ సంబంధాన్ని సృష్టిస్తుందన్నారు. ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న స్వభావాన్ని సూచిస్తుందన్నారు.

రౌడీ షీటర్ గొల్ల కిట్టు అనుచరులు అరెస్ట్

- నార్త్ జోన్ డిసిపి చందనా దీప్తి

నవతెలంగాణ-కంటోన్మెంట్



మారేడ్‌పల్లి ట్రాన్స్‌పోర్స్ పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి మానేటిపల్లికి చెందిన గొల్ల కిట్టు ఐలియాస్ కృష్ణ యాదవ్ ఆయన అనుచరులు నలుగురు రౌడీషీటర్లను అదుపులో తీసుకున్నా రు. ఈ మేరకు నార్త్ జోన్ డిసిపి చందనా దీప్తి మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిం చారు. గొల్లకెట్టు కృష్ణ యాదవ్ గత నెల 8వ తేదీ ఓ వ్యక్తిని తన అనుచరులతో కలిసి కిడ్నాప్ చేశారని అంతేకాకుండా అతని బెదిరించారని ఈ మేరకు అతన్ని వారి అనుచరులను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. వీరిపై గొల్లకిటిపై 34 కేసులు అతను కేసులు ఉన్నట్లు డిజిపి వివరిం చారు. కాగా ఎన్నికల రౌడీషీటర్లు అందరినీ బైండ్ ఓవర్ అరెస్టులు చేస్తున్నట్లు వివరించారు. రౌడీషీటర్ ఎవరు కూడా ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనవద్దని తెలిపారు . ఎవరైనా రౌడీషీటర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కూడా పోలీసులు వివరించారు.

10న ఛలో తిరుపతి విజయవంతం చేయండి

నవతెలంగాణ - ఓయూ

తిరుపతిలోని శ్రీస్వామి హథీరాం బావాజీ మఠం సంరక్షణ కోసం నవంబర్ 10న నిర్వహించనున్న ఛలో తిరుపతి విజయవంతం చేయాలని శ్రీ హథీరాం బావాజి మఠం పరిరక్షణ కమిటీ నేతలు మాజీ మంత్రి పి.జగన్ నాయక్, అమర్ సింగ్ తిలవాథ్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, అధ్యక్షుడు రాథోడ్ తుకారం లు అన్నారు. సాయంత్రం వారు ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట గిరిజన విద్యార్థు లు, అధ్యాపకులు, ఉద్యోగులతో కలసి ఛలో తిరుపతి పోస్టర్స్ విడుదల చేశారు. కార్యక్ర మంలో డా.కరాటే రాజు నాయక్, మొథిలాల్ నాయక్, హనుమంతు నాయక్, హెడ్ ప్రో.చంద్రు నాయక్, రాజ్ గోపాల్, టి.నాయక్, జగన్నాథ్ రామచంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో టి అమ్మిన కార్పొరేటర్

నవతెలంగాణ-కంటోన్మెంట్



ఓల్డ్ బోయిన్‌పల్లిలో టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ టీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. ఇందులో భాగంగా ఆయన టీ కొట్టులో అమ్మి విన్నూత ప్రచారం చేశారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

శనివారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుభాష్ నగర్ 130 డివిజన్ కార్పొరేటర్, ముఖ్య నాయకులతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నాయకత్వములో పురపాలక మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలు ఇంటింటి ప్రచారంలో విస్తృతంగా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు వారాల వినోద్, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గేలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి



- కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ కార్యాలయంలో శనివారం కార్యకర్తలతో సమావేశాన్ని స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ నిర్వహించారు. త్వరలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద్‌ని గెలిపించే విధంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిపక్షాలు చేసే అసత్య కూతలకు సరైన సమాధానం చెప్పాలని, వారి కుట్రలను పటాపంచలు చేయాలని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరిని ఓటు వేసే విధంగా చూడాలని అన్నారు. సీఎం కేసీఆర్ ఈ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, ఎన్నికలు అయ్యేవరకు కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కష్టపడే వారిని గుర్తు పెట్టుకుంటుందని వారికి సముచిత స్థానం కల్పిస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొంతమంది కార్యకర్తల అభిప్రాయాలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ సమావేశం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా దేశంలోనే ఎక్కడ లేనన్ని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ సారధి సీఎం కేసీఆర్ అని 129 డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ అన్నారు. డివిజన్ పరిధిలోని సానియా గాంధీ నగర్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు యూత్ నాయకులు అసిఫ్ ఏర్పాటు చేసినటు వంటి యూత్ సమావేశనికి ముఖ్యఅతిథిగా స్థానిక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ పాల్గొన్నారు. బస్తీలో జరిగిన అభివృద్ధి అందుతునట్టువంటి సంక్షేమ పథకాలు పై తదుపరి యూత్‌కి సంబంధించి, రాబోయే ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, బస్తీ కమిటీ అధ్యక్షులు అవుల నాగేష్, దళిత సంఘాల ఐక్యవేదిక మహిళ అధ్యక్షురాలు అరుణ, యూత్ లీడర్ కలీమ్, మాజీ వార్డ్ సభ్యులు శైనజ్ బేగం, తాటి రవికుమార్, లావణ్య భాగ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ గడప గడపకు ప్రచారం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వచ్చే ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి గడప గడపకు ప్రచారం చేపట్టారు. శనివారం ఆమె, టెంపుల్ అల్వాల్, కిషన్ ప్రసాద్ కాలనీలలో కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి మర్రిరాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లు ను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వి.ఎన్ రాజు, శ్రీనివాస్, సూర్య ప్రకాష్ రెడ్డి, సంజీవ, రాజు, హరి, కృష్ణవేణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలస్తీనా పై ఇజ్రాయిల్ యుద్ధ వైఖరిని ఖండించాలి

- ఎం.చంద్రశేఖర్ సీఐటీయూ జిల్లా నాయకులు

నవతెలంగాణ-దుండిగల్

ప్రపంచ దేశాల ఐక్య రాజ్యసమితి పాలస్తీనా ఇజ్రాయిల్ ఇరు దేశాలకు పరస్పర దాడులు నిర్వహించవద్దని శాంతి సామరస్యంతో మెలగాలని గతంలో సూచించిన మళ్లీ ఒక దేశం పై మరో దేశం దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయని ముఖ్యంగా పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించవలసిందేనని సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ తెలిపారు. కుతుబుల్లాపూర్ నియోజకవం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ పరిధిలోని సీఐటీయూ ఆటో స్టాండ్ వద్ద సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పాలస్తీనపై ఇజ్రాయిల్ దాడులను తక్షణమే ఆపాలని శనివారం ప్రగతి నగర్ స్టాండ్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇరుదేశాల మధ్యల 1942 నుండి అంతకుముందు నుండి మూడు వర్గాల ప్రజల మధ్య సరిహద్దులు వారి ప్రార్థన మందిరాలు మసీదులు భూభాగంలో ఉన్నటువంటి ఇతర సమస్యలు పైన ఒకరు పైన ఒకరు దాడులు చేసుకుంటూ ఆ రోజుల్లో వేలమంది అక్కడ ఉన్నటువంటి ప్రజలు చనిపోవడం జరిగిందన్నారు. అప్పుడు ప్రపంచ దేశాలతో కూడిన ఐక్యరాజ్య సమితి ఇరువురి మధ్యన చర్చలు జరిపి 1948 మే 14న ఇరుదేశాలను విభజించి ఇజ్రాయిల్, పాలస్తీన దేశాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దాంతోపాటు అక్కడున్నటువంటి కొన్ని ప్రార్థన మందిరాలు మసీదులు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఉన్నాయి. ఈ ఏర్పాటుకు ప్రపంచ దేశాల ఓటింగ్ పెట్టి నిర్ణయించారు. మళ్లీ తిరిగి కొన్ని సంవత్సరాల తర్వాత ఐక్యరాజ్య సమితి నిర్ణయించిన నిబంధనలకు విరుద్ధంగా ఆమస్ ఉగ్రవాద సంస్థ 1982 లో ఏర్పాటు చేసి మళ్లీ దాడులు చేయడం జరిగింది. ఆ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఆమాస్



ఉగ్రవాదులు 2007లో ఇజ్రాయిల్ పై 500 విష ప్రయోగ బాంబుల రాకెట్లను వేయడం జరిగింది. ఇప్పటికీ పాలస్తీనాలో 4300 మంది పైగా చనిపోయారు అందులో 1000 మంది చిన్నపిల్లలు ఉన్నారు 1200 మంది పైగా మహిళలు ఇంకా అనేకమంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు వీరందరికీ కరెంటు నీరు ఆహారం ఇంధనం అన్ని నిలిపివేయబడ్డాయి .సహాయక చర్యలను ఇజ్రాయిల్ అనుమతించడం లేదు. సహాయం చేస్తున్న వారిపై బాంబులు వేస్తున్నారు. అమాస్ ఉగ్రవాదులకు బదులు పాలస్తీన ప్రజలను టార్గెట్ చేసి చేస్తున్న దాడులు ఇజ్రాయిల్ భద్రత దళాలు ఎంతవరకు కరెక్ట్ కాబట్టి ఇజ్రాయిల్ ఆలోచించాలి. ఉగ్రవాద సంస్థలకు ఒక దేశపు భద్రత దళాలకు తేడా ఏంటి అని సీఐటీయూ ఈ దాడిని ఖండిస్తుందన్నారు. కార్మికులు ప్రజలు ప్రజాతంత్ర వాదులు విద్యార్థులు మేధావులు ఇలాంటి దాడులను అరికట్టాలని అన్ని ప్రాంతాలలో నిరసనలు, శాంతియుతంగా ఇరుదేశాలు ఉండాలని విజ్ఞప్తి చేస్తూ పాలసీనపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎన్ బాలపీరు మహేష్ రెడ్డి ప్రభుదాసు శ్రీను నరసింహ సింగోటం జలీలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక కుటుంబానికి నష్టపరిహారం

- సీఐటీయూ మండల కార్యదర్శి బంగారు నర్సింగ రావు

నవతెలంగాణ-మల్కాజిగిరి

వినాయక నగర్ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న రెండంతస్తుల భవనం పై నుండి ప్రమాదవశాత్తు జారి పడిపోయిన కార్మికుని కుటుంబానికి సీఐటీయూ అండగా ఉంటుందని సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగ రావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి మండలం, వినాయక నగర్ డివిజన్‌లో మూడు గుళ్ళు ఎదురుగా రెండంతస్తుల భవనం నిర్మాణం చేస్తుండగా తాపీ మేస్త్రి గోపాల్ నాయక్ రెండవ అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు జారి పడటం జరిగిందన్నారు. కార్మికునికి రెండు కాళ్ల చేతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ సంఘటన తెలిసిన వెంటనే సీఐటీయూ మండల కమిటీ సంతోషిమాత బీసీ డబ్ల్యూ అడ్డా నాయకులు ఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గాయపడిన కార్మికునికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కార్మికుడు రోజువారి కూలీ చేస్తే తప్ప పూట గడవని పరిస్థితి. ప్రమాదంలో గాయపడిన బాధిత



కార్మికుని చికిత్స నిమిత్తం రూ. 80 వేలు, కుటుంబ పోషణ నిమిత్తం రూ. 50 వేలు నష్టపరిహారం ఇప్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సీఐటీయూ నాయకులు మూడవ సరోజ, కృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంను బలపర్చండి : నందికంటి

- నందికంటి శ్రీధర్

నవతెలంగాణ-మల్కాజిగిరి

రాష్ట్రంలో ప్రజలు కేసీఆర్ నాయకత్వంను బలపర్చలని ఏంబీసీ చైర్మెన్ నందికంటి శ్రీధర్ అన్నారు. శనివారం BRS పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గం 137 వ డివిజన్ వినాయక నగర్ పరిధిలో మాజీ కార్పొరేటర్ బద్దం పరుశురాం ఆధ్వర్యంలో కాకతీయ నగర్, శివ గౌరీ ఎంక్లేవ్ చంద్రగిరి కాలనీ సాయి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఏంబీసీ చైర్మెన్ నంది కంటి శ్రీధర్ కలసి పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ వారితో మమేకమై కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



చంద్రమౌళి, శ్రీదేవి, అరుంధతీ, బద్రి నారాయణ, ఫరీద్, బాలకృష్ణ గుప్త, తులసి సురేష్, పేపర్ శ్రీను, అరుణ తదితరలు పాల్గొన్నారు.

మాధవరంను మూడోసారి లక్ష మెజార్టీతో గెలిపిస్తాం..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పుల్ల బస్తి, ప్రకాశం నగర్, హెచ్.ఏ.ఎల్ కాలనీ, సాయిబాబా కాలనీలలో ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మాధవరంను లక్ష మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ, తిరిగి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసుదేవరావు మరియు డివిజన్ అధ్యక్షుడు సంతోష్ , ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ కూకట్‌పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ బొట్టు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఐ బౌటిక్‌లో సినీ ప్రముఖులు, మోడల్స్ సందడి



- **హైటెక్ సిటీలో లగ్జరీ సన్ గ్లాసెస్ ఐ బౌటిక్ లాంచ్**

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇప్పటి వరకు మార్కెట్లో స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు సందడి చేశాయి. ఇప్పుడు కొత్తగా ఐ బౌటిక్ లగ్జరీ సన్ గ్లాసెస్ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా నిర్వహకులు డాక్టర్ జగదీష్ రెడ్డి బండి, ప్రణతి రెడ్డి బండి, డాక్టర్ హేమలత మాట్లాడుతూ ఐ బోటిక్ హైటెక్ సిటీ నడిబొడ్డున ఈ స్టోర్ ప్రారంభిచడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఐ బౌటిక్, ఐ వేర్, సన్ గ్లాసెస్ స్టోర్ కోసం ఒకసారి ఈ స్టోర్‌కి వస్తే ఐ ప్రపంచాని చూచినట్టు ఉంటుందన్నారు. నచ్చిన బ్రాండ్స్ నచ్చిన డిజైన్‌తో ఇంటర్నేషనల్ బ్రాండ్స్‌తో మౌంట్‌బ్లెన్, మై బ్యాచ్, బర్‌బెర్రీ, ప్రడా మరెన్నో లగ్జరీ బ్రాండ్‌లను ఇక్కడ ఎచుకోవొచ్చు అని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీతో, అవతార్ ఆధారిత ఫ్రేమ్ ఎంపిక, ఖచ్చితమైన లెన్స్‌ను ఎంచుకోవడంలో సహాయపడే వివిధ సాధనాల కోసం పరిశ్రమలో అత్యుత్తమ కార్ల్ జీస్ మెషీన్‌లను సేకరించినట్టు తెలిపారు. గ్లేర్ లేకుండా శక్తివంతమైన ప్రపంచాన్ని చూడటానికి, నచ్చిన రంగుల్లో అనుకూలీకరించిన ప్రిస్క్రిప్షన్ సన్ గ్లాసెస్‌ని అందిస్తాం అని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన చున్నూ పాషా



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ లో టికెట్ కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతుంది. ఇప్పటికే టికెట్ స్థానికేతరులకు కేటాయించారని లోలోపల కుమ్ములాటలు జరుగుతుంటే, తాజాగా మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్నూ పాషా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ని కలిసి గులాబీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ రథసారథి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో శాంతి భద్రతలు కాపాడటానికి పటిష్టమైన చర్యలు తీసుకున్నారని, ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, అదేవిధంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గతంలో ఏ నాయకుడు చేయని అభివృద్ధిని చేసి చూపెట్టారన్నారు. వారిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం మా బాధ్యత అని చున్నూ పాషా అన్నారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో ఫతేనగర్ కార్పోరేటర్ పండాల సతీష్ గౌడ్, మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జగదీష్, రషీద్, ఎస్.నర్సింహ, శశాంక్, అన్నూ, అసిఫ్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

కృష్ణారావును అఖండ మేజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రానున్న ఎన్నికల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అఖండ మేజార్టీతో గెలిపించాలని కేపీహెచ్బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని 5వ ఫేజ్, ఎన్ఎస్ఎల్, నార్త్ బ్లాక్ ప్రాంతాలలో కార్పొరేటర్ ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హయంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ 10 ఏండ్ల కాలంలో శాంతిభద్రతల విషయంలో కానీ అభివృద్ధి విషయంలో కానీ ఎక్కడ రాజీ పడకుండా కేసీఆర్.. ఎమ్మెల్యే ప్రజలకు ఎలోటు లేకుండా చూసుకుంటున్నారన్నారు. నూతన రోడ్లు ..24 గంటల విద్యుత్ బస్తీ దవాఖానాలు ..పార్కులు ఇండోర్ స్టేడియంలు, క్రీడా మైదానాలు పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకున్నాం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, సాయిబాబా చౌదరి,కట్టా నరసింహారావు, 5వ ఫేస్ నార్త్ బ్లాక్ అసోసియేషన్ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

- **ప్రచార సరళి, ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించాలి**
- **నోడల్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ దిశానిర్దేశం**



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి పనినీ జాగ్రత్తగా, పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి జాప్యం లేకుండా వెంట వెంటనే నివేదికలు, చర్యలు తీసుకోవాలని, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో కలిసి జిల్లాలోని శిక్షణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎంసీసీ), జిల్లా గ్రీవెన్స్ కమిటీ, పోస్టల్ బ్యాలెట్, లా అండ్ ఆర్డర్, మీడియా మానిటరింగ్ (ఎంసీఎంసీ), స్వీప్ అంశాలపై సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికీ సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన మేరకు నియోజకవర్గంలో ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ బందాలను ఏర్పాటు చేసామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు, అక్రమ నగదు బంగారం, ఇతర ముఖ్యమైన ఆభరణాలు, ఉచితాల పంపిణీని అరికట్టేందుకు ఈ బందాలు కట్టుదిట్టంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల్లో ప్రకటనలను జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్టు తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు, డీఏవీపీ, డీఐపీఆర్ రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేస్తామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వివరాలను ఎంత వరకు వచ్చాయని నోడల్ అధికారి వంశీమోహన్‌ను అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్లకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని, ఈ విషయంలో ముందస్తుగా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని ఎన్నికల కేంద్రాల్లో ఏమైనా పనులు చేపట్టాల్సిన ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు తాము చేపడుతున్న కార్యక్రమాల వివరాలు, తదితర అంశాలను సమావేశంలో వివరించారు. ఎన్నికలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్టర్ ప్రైమ్ వైద్యుల ఉచిత శిబిరాలు అభినందనీయం

- **తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు అధిముల రాము**



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ సంయుక్తంగా ఫిరోజ్ గూడాలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు అధిముల రాము శనివారం ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 124 మంది పాల్గొని వైద్యా న్నిపుణలతో పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు అధిముల రాము మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించాలని, అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందనే సదుద్దేశంతో, ప్రతికాలనిలో ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం చాలా మందికి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలియని పరిస్థితి ఉందన్నారు. వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి తగిన సూచనలు అందచేస్తున్నందుకు ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు అందించిన సహకారానికి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు ఇట్టి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు అధిముల రాము కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సిబ్బంది డా. ప్రియాంక, డా. తస్లీమ్, తాతాజీ, సునీత, సైదాబి, తెలంగాణ దళిత సంక్షేమ సంఘం కార్యదర్శి గుడిమెట్ల రమేష్, కోశాధికారి దండు రవి కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు దీప్తి, కోఆర్డినేటర్ మేడి అశోక్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం బీఆర్ఎస్ లక్ష్యం : కార్పొరేటర్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలోకి దూసుకెళుతుందని, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించబోతుందని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. శనివారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్‌లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు దొండేటి విజయరామిరెడ్డి, పార్టీ కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేశారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ. వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం ముమ్మరం చేస్తూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభ్యర్థుల గెలుపుకు దిక్సూచి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, రషీద్ బేగ్ ,పరసు శ్రీనివాస్ యాదవ్, సింగారం మల్లేష్, మసూద్, అజయ్ గుప్తా, మురళీకృష్ణ, చందు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
ఆదివారం | అక్టోబర్ 29. 2023 | www.navatelangana.com

ఆడపిల్లలు ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఆడపిల్లలు ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక ధృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు దోహదపడుతాయని రణ్వీర్ తైక్వాండో మాస్టర్ రమేష్ అన్నారు. శనివారం జవహర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని, కరాటే పోటీలో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గడప గడపకూ కేసీఆర్ సంక్షేమ పథకాలను వివరిస్తాం

- మల్లారెడ్డి గెలుపునకు మంద సంజీవరెడ్డి ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రతి గడపకు వెళ్తామని బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి ఓటు వేయాలని కోరుతూ బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్‌లో చేపట్టిన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు అనంతరం అనేక సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజల కోసం ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కేసీఆర్ సర్కార్‌కే దక్కిందన్నారు. మరోసారి కేసీఆర్ సర్కారు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డికే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి,పలు డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా నవంబర్ 5న ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని నవంబర్ 5వ తేదీన భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల ఆత్మీయ సమ్మేళన సభను మల్లాపూర్‌లో నిర్వహించాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య అధ్యక్షతన సైనిక్‌పురిలోని బీఎల్ఆర్ ఆఫీసులో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా డీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ హాజరై మాట్లాడుతూ.. కార్మికులు అధికంగా ఉండే ఉప్పల్‌లో కేసీఆర్ కార్మికుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బండారి లక్ష్మారెడ్డి గెలుపు అసంఘటిత రంగ కార్మికులందరినీ ఏకం చేసి సభ విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బీఎల్ఆర్ ట్రస్టు ద్వారా కార్మికులకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. తన సేవను గుర్తించిన కేసీఆర్ టికెట్ కేటాయించారని పేర్కొన్నారు. తన గెలుపునకు అందరూ కృషి చేయాలని కోరారు. గెలిచిన వెంటనే ఉప్పల్‌లో కార్మిక భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పాండు నాయక్, రమేష్, స్కూల్ వ్యాన్ యూనియన్ అధ్యక్షులు సాయికుమార్, హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, కురుమయ్య, యాకస్వామి, ఎన్ఎఫ్‌సీ ఎంప్లాయిస్ యూనియన్ రూప్‌చందు, డీసీఎం యూనియన్ అధ్యక్షులు కోరప్ప, అంజన్న, ఇండస్ట్రియల్ అధ్యక్షులు బూరుగు మారుతీరావు, బీపీఎల్ కంపెనీ నాయకులు రవి, డొమెస్టిక్ యూనియన్ నాయకురాలు నిర్మలారెడ్డి, పెయింటర్ అధ్యక్షులు మధుకుమార్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లోకి ఎస్సీ మోర్చా బీజేపీ మేడ్చల్ జిల్లా స్పోక్ పర్సన్ ఉదయ్ కిరణ్



నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్ జిల్లా అర్బన్ బీజేపీ ఎస్సీ మోర్చా మేడ్చల్ జిల్లా స్పోక్ పర్సన్ రాయిని ఉదయ్ కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు తెలిపారు. శనివారం బీజేపీ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలం గాణలో భారతీయ జనతా పార్టీకి ఆదరణ కరువైందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపో యారని అన్నారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఉప్పల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందమళ్ల పరమేశ్వర్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తానని అన్నారు.

సమాజ పురోగమనానికి విద్య ఆవశ్యకత అంశంపై సదస్సు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో సమాజ పురోగమనానికి విద్య ఆవశ్యకత అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్రె మల్లేశం హాజరై మాట్లాడుతూ.. మనిషి మనిషిగా రూపొందించడానికి జంతువు నుండి మనిషిగా పరివర్తన చెందటానికి సూచికగా విద్య ప్రధాన పాత్ర పోషించిందని చెప్పారు. చిన్న చిన్న పరికరాలు నుండి అంతరిక్షానికి వెళ్లగలిగే స్థితికి చేరాడు అని చెప్పారు. విద్యను వ్యాప్తి చెందే దశలో పాలకులు, మతవాదులు వాటిని శ్రమించే కష్టజీవులకు అందకుండా ఉన్నత వర్గాలకే పరిమితం చేసే దుస్థితికి తీసుకొచ్చారని చెప్పారు. సామాజిక ఉద్యమ నాయకుడు ప్రసాద్ బాబు మాట్లాడుతూ విద్య అందరికీ చెందే విధంగా మన రాజ్యాంగంలో సైంటిఫిక్ టెంపర్ అందించేలా పొందుపరిచారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు సమన్వయం చేశారు. సదస్సుకు ఈసీఐఎల్ రిటైర్డ్ ఏజీఎం నాగయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, కోమటి రవి, రాజమల్లు, జయరాజ్, శివరామకృష్ణ, పి ఎస్ ఎన్ మూర్తి, హెచ్ వి స్వామి, సిహెచ్ నాగేశ్వరరావు, శారద,అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



బండారి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా మీర్‌పేట్ హౌసింగ్ బోర్డు కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం న్యూ నర్సింహా నగర్, నర్సింహానగర్, ఎన్టీఆర్‌నగర్ కాలనీలలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ల సమస్యలు తెలుసుకున్నారు. వాటికి పరిష్కార హామీలు ఇస్తూ బీఆర్ఎస్ మేనిఫెస్టోని ఓటర్లకు వివరిస్తూ ప్రచారంలో ముందుకుసాగారు. కేసీఆర్ పెంచిన పెన్షన్లు, రూ.400కే గ్యాస్ వంటి పథకాలు అమలు కావాలన్నా ఉప్పల్ నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందాలన్నా కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని పేర్కొన్నారు. అంతకుముందు బండారి లక్ష్మారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. కేసీఆర్‌ను తప్పా ఇంకెవ్వరినీ నమ్మే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ వాళ్లను నమ్మి కర్ణాటక రైతుల్లా కష్టపడలేమంటూ ఓటర్లు తేల్చి చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇస్తూ మద్దతు పలికారు. ఈ ప్రచారంలో స్థానిక కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లో



ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని మల్లాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం చేశారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ, న్యూ భవానీ నగర్ కాలనీల్లో పాదయాత్ర చేశారు.

బూత్ కమిటీలు ప్రచారం ముమ్మరం చేయాలి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కొరకు చర్లపల్లి డివిజన్‌లో బూత్ స్థాయి కమిటీలు వేసి ప్రచారం ముమ్మరం చేయాలని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ అన్నారు. బూత్ కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ ప్రచారంలో పాల్గొని సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ ఇంధిరా నగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుమల్ల పరమేశ్వర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం డివిజన్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రచారంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధి విధానాలను కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెంకటేశం, అంజయ్య, భానురి నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
ఆదివారం | అక్టోబర్ 29 . 2023 | www.navatelangana.com

సీఎం కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ : మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

సీఎం కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. కేసీఆర్ అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి ప్రతిపక్ష పార్టీల నుండి వలసలు కొనసాగుతున్నాయని చెప్పారు. శనివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో వరప్రసాద్ రెడ్డి, రవుఫ్, ప్రసాద్, మధుసూదన్ తోపాటు 30 మంది ఉన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లుబాయ్, నాయకులు ఉన్నారు.

పదేండ్ల అభివృద్ధిపై మల్లారెడ్డి చర్చకు సిద్ధమా



- **కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్**

నవతెలంగాణ-కీసర

మేడ్చల్ నియోజకవర్గంలో మల్లారెడ్డి పదేండ్ల నుంచి ప్రజలకు ఎలాంటి అభివృద్ధి ఏమి చేశావో చెప్పాలని, అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని మంత్రి మల్లారెడ్డిని మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రశ్నించారు. శనివారం మేడ్చల్ నియోజకవర్గం కీసర మండలం చీర్యాలలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలకు ఎండగట్టాలంటే కాంగ్రెస్ పార్టీ వస్తేనే సాధ్యం అన్నారు. మంత్రి మల్లారెడ్డి భూకబ్జాలుకు పాల్పడుతూ ప్రజలకు అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. మేడ్చల్‌కు డిగ్రీ కాలేజీ ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకుంటోందన్నారు. ప్రశ్నించే గొంతులన్నిటినీ నొక్కుతున్న బీఆర్ఎస్‌ను తరిమికొట్టాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు 6 గ్యారంటీలను ప్రజలకి వివరిస్తామన్నారు. ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటానని భరోసానిచ్చారు. వచ్చే ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్, రాములు కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి , నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ,దమ్మాయిగూడా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు ,బక్కని నర్సింగ్ రావు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తాం



నవతెలంగాణ-జవహర్‌నగర్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను పక్కా అమలు చేస్తామని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల మద్దతు కాంగ్రెస్‌కే ఉందని, మేడ్చల్ ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోజ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. మేడ్చల్ ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్ ఎల్ ఎ మలిపేద్ది సుదీర్ రెడ్డి నక్క ప్రభాకర్ గౌడ్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ కార్పొరేటర్ నిహారిక గౌడ్ కాంగ్రెస్ సినీయర్ నాయకులు సదానందం, కన్నయ్య రాజు, బొబ్బిలి మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొమురం భీం వర్ధంతి

నవతెలంగాణ-శామీర్‌పేట



శామీర్‌పేట్‌లో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అఫ్జల్ ఖాన్ ఆధ్వర్యంలో కొమురం భీం వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ కొమురం భీం పేద ప్రజల కోసం, భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసిన యోధుడని అని కొనియాడారు. కార్యక్రమంలో పట్నం నర్సింహ రెడ్డి, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, సాఖిబ్, చాణక్య, కౌశిక్, విశాల్ ,భరత్ పాల్గొన్నారు.

మేడ్చల్ నుంచి మల్లారెడ్డిని తరిమి కొట్టడం ఖాయం

- **మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**
- **కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ విజయం కోసం కార్యకర్తలు నిరంతరం కష్టపడాలి**

నవతెలంగాణ-బోడుప్పల్

సేవ దృక్పథంతో చేసే రాజకీయాలను కార్పొరేట్ రాజకీయాలుగా మలిచిన మల్లారెడ్డిని మేడ్చల్ నుండి తరిమి కోట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం బోడుప్పల్ తిరుమల పద్మావతి గార్డెన్‌లో జరిగిన పీర్జాదీగూడ, బోడుప్పల్ కార్పొరేషన్ల కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలను డబ్బు మయం చేసిన మల్లారెడ్డిని తరిమి కొట్టాలని



పిలుపునిచ్చారు. కార్పొరేటర్, కౌన్సిలర్ సీట్లను అమ్ముకున్నాడని వాపోయాడు.

మీ బిడ్డగా ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

బోడుప్పల్‌లో సామాన్య కుటుంబంలో పుట్టిన నేను ఎమ్మెల్యేగా పోటీ చేసే స్థాయికి చేరుకోవడానికి బోడుప్పల్ ప్రజల ఆశీర్వాదమే అని ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్) అన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో నక్క ప్రభాకర్ గౌడ్, బీ బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్, పీర్జాదీగూడ అధ్యక్షుడు రవి, రమేష్, మైసయ్య, వీరాచారి, చందర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సుశాంత్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, కిషోర్ గౌడ్, అజయ్ యాదవ్, బీరప్ప, ఉపేందర్, నర్సింగ్‌రావు ఉన్నారు.

నగరంలో ఇండియన్ నేషనల్ ర్యాలీ ఛాంపియన్‌షిప్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ స్పోర్ట్స్ ఈవెంట్ ప్రమోటర్ బ్లూబ్యాండ్ స్పోర్ట్స్ 17 ఏండ్ల తర్వాత నగరంలో ఇండియన్ నేషనల్ ర్యాలీ ఛాంపియన్‌షిప్‌ని ప్రకటించింది. తెలంగాణ మోటార్ స్పోర్ట్స్ ఫౌండేషన్, మోటార్‌స్పోర్ట్స్ క్లబ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్లూబ్యాండ్ ఎఫ్ఎంఎస్‌సీఐ ఇండియన్ నేషనల్ ర్యాలీ ఛాంపియన్‌షిప్ 2023లో దేశవ్యాప్తంగా 55 మంది డ్రైవర్‌లు పోటీ పడనున్నారు. మండోవి రేసింగ్‌కు చెందిన అరూర్ అర్జున్‌రావు, సహ-డ్రైవర్ సతీష్ రాజగోపాల్, ఈ ఏడాది మూడు రౌండ్‌లలో విజేతలు, ప్రస్తుతం గణనీయమైన 60 పాయింట్ల ఆధిక్యాన్ని కలిగి ఉన్నారు. సురక్షితమైన ముగింపుతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ సమీపంలోని శివార్లలో శని, ఆదివారాల్లో జరిగే ఈ ర్యాలీ వేదికల్లో అర్జున్ అవార్డు గ్రహీత గౌరవ్ గిల్, అమిత్‌రాజిత్ ఘోష్, కర్ణ కడూర్, చేతన్ శివరామ్, ఆదిత్య ఠాకూర్,



రాహుల్ కాంతరాజ్, నలుగురు మహిళా డ్రైవర్‌ల నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు. ఐఎన్ఆర్‌సీ-2 విభాగంలో ఫిలిప్పోస్ మత్తై, శ్రీనివాస మూర్తి పట్టికలో ముందంజలో ఉండగా, ఐఎన్ఆర్‌సీ-3 డ్రైవర్ల తరగతిలో డారియస్ ష్రాఫ్ అగ్రస్థానంలో ఉండగా, సహ-డ్రైవర్ల గణనలో షా హిద్ సల్మాన్ అగ్రస్థానంలో ఉన్నారు. ఐఎన్ఆర్ సీ-4 డ్రైవర్ల పట్టికలో అభిన్‌రాయ్ ముందంజలో ఉన్నాడు. సహ-డ్రైవర్ల గణనలో ప్రమోద్ రామన్ ముందున్నాడు. ప్రస్తుతం లేడీస్ విభాగంలో శివాని పర్మార్ టాప్ పొజిషన్‌లో ఉన్నారు. పాన్-ఇండియా ఈవెంట్‌గా మార్చడానికి మా ప్రయత్నం అని ప్రమోటర్ ప్రేమ్‌నాథ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సెరిమోనియల్ ప్రారంభంతో ర్యాలీ ప్రారంభమైంది. శనివారం ఆదివారం నిర్వహిస్తారు. ఈ ర్యాలీలో జేవీఆర్, సంఘీ అనే రెండు ప్రత్యేక వేదికలు ఉంటాయి. 12.30 కిలోమీటర్ల మేర ఉన్న జేవీఆర్ స్టేజ్‌ను శనివారం రెండుసార్లు ఫార్వర్డ్ డైరెక్షన్‌లో నడుపుతారు. 30 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న సంఘీ స్టేజ్ శనివారం ఒకసారి రివర్స్ డైరెక్షన్‌లో, ఆదివారం రెండుసార్లు ఫార్వర్డ్ డైరెక్షన్‌లో నడుస్తుంది. మొత్తంగా ర్యాలీ ఐదు ప్రత్యేక స్టేజీల్లో 114.6 కిలోమీటర్ల కాలవ్యవధిని కవర్ చేస్తుంది. అనుసంధాన దూరాలతో కలిపి మొత్తం 212 కిలో మీటర్ల కంటే ఎక్కువ ర్యాలీ దూరం ఉంటుంది. ఆదివారం సాయంత్రం 4 గంటలకు బహుమతుల పంపిణీ కార్యక్రమం ఉంటుంది. తదుపరి రౌండ్, ర్యాలీ ఆఫ్ కూర్గ్, నవంబర్ 17 నుంచి 19 వరకు, చివరి రౌండ్, ఐకానిక్ 1000 ర్యాలీ, డిసెంబర్ 8 నుంచి 10 వరకు జరగనుంది.

హైబీపీ, మధుమేహం, పొగాకుతో స్ట్రోక్ ముప్పు

- **స్ట్రోక్ వచ్చిన ఏడాది తర్వాత కూడా రీహాబిలిటేషన్‌తో ఊరట**
- **ఉచ్ఛ్వాస్ ట్రాన్సిషనల్ కేర్ వ్యవస్థాపక చైర్మెన్ డాక్టర్ అంబటి రాం పాపారావు**
- **నేడు అంతర్జాతీయ స్ట్రోక్ డే**

నవతెలంగాణ-సిటీబ్యూరో

మన దేశంలో అధిక రక్తపోటు, మధుమేహం, పొగాకు వాడకం.. ఈ మూడూ బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి ప్రధాన కారణాలుగా ఉన్నట్టు ఇండో-అమెరికన్ సంయుక్త పరిశోధనల్లో వెల్లడైంది. వీటిలో హైబీపీ వల్ల 60.8శాతం, మధుమేహం వల్ల 35.7 శాతం, పొగాకు వాడకం వల్ల 32.2శాతం కేసులు వస్తున్నట్టు తేలింది. ఇంతకాలం స్ట్రోక్ వచ్చి, చికిత్సతో కొంత తగ్గిన తర్వాత మూడు నుంచి ఆరు నెలల్లోపు రీహాబిలిటేషన్‌కు వెళ్తేనే నయమవుతుందని చెప్పేవారు. ఇప్పుడు ఏడాది తర్వాత ట్రాన్సిషనల్ కేర్ సెంటర్లకు వచ్చినా సరే పూర్తి స్థాయిలో కోలుకోవడానికి వీలుంటుందని ఉచ్ఛ్వాస్ ట్రాన్సిషనల్ కేర్ వ్యవస్థాపక చైర్మెన్ డాక్టర్ అంబటి రాం



పాపారావు తెలిపారు. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 12 మిలి యన్ల స్ట్రోక్ మరణాలు, 60 మిలియన్ల మంది కోలుకోవడం ఉంటుందని అంచ నా వేస్తున్నారన్నారు. మన దేశంలో మరణాలకు నాలుగో అ త్యధిక కారణం బ్రెయిన్ స్ట్రోకేనని వైద్య పరిశోధనల్లో తేలిందని చెప్పారు. ఇలాంటి పరిస్థి తుల్లో స్ట్రోక్ వచ్చి తగ్గిన తర్వాత మనిషి కదలికలు చాలా ముఖ్యమని, ఎక్కువకాలం కదలకుండా ఉండిపోతే దీర్ఘకాలంలో చాలా దుష్ప్రభావాలు ఉం టాయని ఆయన వివరించారు. స్ట్రోక్ వస్తున్న వారిలో 67.2శాతం మంది పురుషులు ఉంటుండగా, 33శాతం మంది మహిళలు ఉంటున్నట్టు చెప్పారు. సగటున 58.3 ఏండ్ల వయసులో (14. 7 ఏండ్లు అటూ ఇటూ) స్ట్రోక్ వస్తోందన్నారు. మొదటి నాలుగు వారాల్లోగా 30.5శాతం మంది మరణిస్తున్నారని, మరో 27.1శాతం మంది తర్వా తి ఐదేండ్లలో మరణిస్తున్నారని విశ్లేషించారు. 21.1శాతం మందికి ఐదేండ్లలోపు మరోసారి స్ట్రోక్ రావడం వల్ల కూడా మరణాలు సంభవిస్తున్నట్టు డాక్టర్ రాం పాపారావు తెలిపారు. స్ట్రోక్ వచ్చి తగ్గిన వారిలోనూ 32.4శాతం మందికి జీవన నాణ్యత బాగా దెబ్బతింటోందని, ఐదేండ్ల తర్వాత 40.5శాతం మంది పూర్తి సాధారణ స్థితికి చేరుకోగా, 45.9శాతం మంది ఆఫీసులకు కూడా వెళ్తున్నట్టు చెప్పారు. కోలుకున్న వారిలో 3.4శాతం మందికి తీవ్రంగాను, 1.7శాతం మందికి బాగా తీవ్రంగాను కుంగుబాటు (డిప్రెషన్) కూడా వస్తోందన్నారు. దీర్ఘకాలంలో మరోసారి స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉందన్న విషయం కూడా చాలా మందికి తెలుస్తోందని, అందువల్ల అది రాకుండా చూసుకోవడం, మొదటిసారి వచ్చిన స్ట్రోక్ నుంచి కోలుకోవడం చాలా ముఖ్యమని.. ఈ విషయంలో ట్రాన్సిషనల్ కేర్ సెంటర్లు కీలకపాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. స్ట్రోక్ వచ్చి తగ్గిన వారి విషయంలో కదలికలతో పాటు ప్రవర్తన, భావోద్వేగాల పరమైన మెరుగుదల విషయాన్ని దగ్గర ఉండేవాళ్లు గుర్తించాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURTS :: AT HYDERABAD
OS NO. 3325/2022

Between:
State Bank of India
SME Centre Secunderabad, Ist Floor, Administrative Office, Patny Centre, Secunderabad -03
Rep. by its Chief Manager
.....Plaintiff

AND

M/s. Srikanth Enterprises and another ....Defendants

To
1. M/s Srikanth Enterprises, Rep. By its Prop.M Srikanth 92/21, Rajiv Gruha kalpa, Suraram Colony, Suraram, Saroornagar - 500055
2. Mr.M Srikanth S/o Mr.M. Pochaiah, Age 24 Years, OCC: Business 92/21,Rajiv Gruha kalpa, Suraram colony, Suraram, Saroor nagar-500055

Please take notice that the above named plaintiff instituted the above suit against both of you for recovery of Rs 13,48,016-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 17-11-2023at 10.30 AM. In default of your appear ance the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//

D.K. Lakshmi Kumari,
Advocate
Flat no.304,
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II
Uppal, Hyderabad-39
Counsel for plaintiff

PUBLIC NOTICE

The general public is hereby informed that my client, M/s DSS CONSTRUCTIONS having it's registered office at 3 Floor, KFC Building, Chintal Main Road, Chintal, Hyderabad-500037, Represented by it's partners: (1) **Sri K. SUHAS S/o K. Laxman,** aged about 26 years, Occ: Business, R/o: 47-1A, Sri Sai Colony, Chintal, Quthbullapur (M), Medchal-Malkajgiri(D)-500037, (2) Sri SANTOSH PATIL S/o Kalyan Rao Patil, aged about 36 years, Occ: Business, R/o: 47-1A, Sri Sai Colony, Chintal, Quthbullapur (M), Medchal-Malkajgiri(D)- 500037, (3) **Sri CHANDU DELLI BABU S/o Radha Krishna Murthy,** aged about: 48 years, Occupation: Business, R/o. House No.MIG-853, Kiranmai Residency, Flat No.501, KPHB colony, Kukatpally, Hyderabad, TS have entered into an agreement of sale concerning a Plot admeasuring Ac.0.14 guntas equal to 1694 Sq.Yards (Subject to the plot measurement, after deducting the cross land) Bearing House No's 1) House Num: 1-65/43/1, 2) House Num: 1-65/43/2, 3) House Num: 1-65/43/3 and 4) House Num: 1-65/43/4 in Sy.No.34, Situated at Guttala Begumpet village, Serilingampally Mandal, R.R. District and is bounded by: **NORTH:**Plot in Sy.No.22/part, **SOUTH:**. 40' Wide Road, **EAST :.** Part of Plot in Sy.No.34 **WEST :** Part of Plot in Sy.No.34. My client has entered into this agreement of sale with (1) Sri Edupuganti Abhirath S/o Late Edupuganti Manohara Rao, aged about 25 years, Occ: Business, R/o: Hno 24B-10-51, Ponugantivari Street, Ramachandra Rao Pet, Eluru, AP-534002, (2) Miss Edupuganti Anushree D/o Late Edupuganti Manohara Rao, aged about 29 years, Occ: Business, R/o: 36-107/2, Plot-894, Defence Colony, Sainikpuri, Hyderabad, TS-500094, Permanent residence at H.No.24B-10-51, Ponugantivari Street, Ramachandra Rao Pet, Eluru, AP-534002, If any person or persons have any right, title, interest, or claim whatsoever in and over the said property, they may approach the undersigned with all relevant documents within 10 days from the date of this notice. If my clients do not receive any objection in respect of the above-mentioned sale transaction from anybody within the stipulated time, my clients shall proceed to register a sale deed and complete the sale of the said property after the expiration of the specified period. Any claims or objections made after this stipulated time will not be entertained in any manner in the future.

PUSHADAPU SUBBA RAO
ADVOCATE
R/o.H.No.5-270/02 CHANDRA NAGAR, CHINTAL HYD - 500 054
Ph : 9440346561

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE FAMILY JUDGE CITY CIVIL COURT AT : HYD
E.P. No. 15 of 2022
In
O.P. No. 625 of 2016

Between:
G. Vani @ Vanisri
.. DHR/ Petitioner
W/o. N.D. Naveen Kumar, D/o. Raju, aged 32 years, Occ : Housewife, R/o. 5-294, Brundavan Colony, Old Bowenpally, , Kukatpally, Hyderabad – 500011.

AND

N.D. Naveen Kumar
… JDR / Respondent

To
N.D. Naveen Kumar, S/o. Late N.M. Devadas, aged 46 years, Occ : Private Employees, R/o. 1-9-5/E/11/3, Near Ramalayam, Ramnagar, Hyderabad – 500020.

Please take notice that / summons that the above named Decree holder has filed the above E.P for recovery of arrears of maintenance and maintenance against you and the above case stands posted for your appearance. Hence you are directed to appeal before the court either in person or through an Advocate failing on 02-11-2023 which the case will be decided ex-party.

// By the order of the Court //

Smt. Dasari Manjula Geetha,
Advocate
Hayathnagar, R.R. Dist. T.S.
Cell : 9963329450

IN THE COURT OF IX ADDITIONAL DISTRICT JUDGE, R.R. DISTRICT, AT: L.B.NAGAR
I.A. No. 82 of 2023
IN
I.A.No. 325 2022
IN
O.S.No. 737 of 2022

Between:
Mrs. Ayesha Begum &Others
--- PETITIONERS/PETITIONERS/PLAINTIFFS

Vs.

Shaik Yousuf & others
--- RESPONDENTS/RESPONDNETS/DEFENDANTS
Mohammed Hameed & others
--- RESPONDENTS/ PROPOSED RESPONDENTS 6 TO 36

To,
1) Shaik Waheeda W/o Shaik Nowshad, R/o H.No.2-6-8, Parks Street, Kavali Near Vivekananda Park, Nellore District-524201, Andhra Pradesh State.
2) Mohammed Basith S/o Mohammed Ismail, R/o H.No.9-4-135/D/6/4, Beside Sana Hotel, Tolichowki, Golconda, Hyderabad.
3) Mohammed Shujath Ali Khan S/o Mohammed Sadath Ali Khan,
4) Latafath Ali Khan Mohammed S/o Mohammed Sadath Ali Khan, # 3 & 4 R/oH.No.9-4-87/69/A, Owaisi Colony, Tolichowki, Golconda, Hyderabad 500 008.
5) Smt. WaheedaSulthana W/o Mohammed Mansoor Ali, R/o H.No.4-2-16/2, IsakhanBagh, Vikarabad District 501 504.
..RESPONDNTS / PROPOSED DEFENDANTS
NOS. 8, 16, 20 to 22

Please take notices that the above named Plaintiffs instituted the above suit against the Defendants for Partition and Separate Possession. Along with suit filed an application for Ad-interim Injunction is also filed. In the said I.A, the Petitioners/Plaintiffs have filed interlocutory applications bearing IA No. 82 of 2023 under Order 1 Rule 10 of CPC. The said Interlocutory Application posted to 01.11.2023 for your appearance. Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on 01.11.2023. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)

P. RAM REDDY
Advocate
Plot No.5, M.L.A. & M.P.s Colony, Road No.10-C, Jubilee Hills, Hyderabad.
(COUNSEL FOR THE PETITIONERS/PLAINTIFFS)

IN THE COURT OF THE M.A.C.T - CUM - I ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURTS, AT: SECUNDERABAD.
OP NO: 203 of 2023

Between:
Sanatan Ray & Another Vs Battula Ravi Kumar & Others

NOTICE

To,
R1. Battula Ravi Kumar, S/o. Ramulu Age: Major, Occ: Driver R/o. Hno.9-5-1-23/37, One more Colony, Ibrahimbagh Road, Bashyam School, Golconda, Hyderabad.
R2. Gade Venkatesh, S/o. G. Anjaiah Age: Major, Occ: Business. R/o. Plot No. 27, Shilpalay, Chandanagar, Serilingampally, Hyerabad.
R4. Ramavath Anjaneyulu S/o. R. Taaru Naik, Aged about 23 years, Occ: Auto Driver. R/o. Hno.8-2-293/82/C/123, Durga Bhavani Colony, Jubilee Hills, Hyderabad. Phone:9392312392

WHERE AS the Petitioners have filed the above case against you for compensation under M.V Act and Rules and the same is posted for your appearance on 03-11-2023. Hence, you are requested to appear before the said Hon'ble Court, at 10.30 AM either in your person or through your Advocate on the said date, otherwise, the matter will be decided in your absence.

// BY ORDER //

COUNSEL FOR THE PETITIONERS
M/s P.Srinivas,
M.Dhanalakshmi, N.Raju Naik,
K.Senha, Advocates.
H.N0.6-18/1,"SHREE" NIVAS, Sreeram Nagar Colony, Anupuram, Kapra, ECIL, Hyderabad -500 062
Mobile: 9246365011.
Thanking you, Yours truly,
(P.Srinivas) ADVOCATE

IN THE COURT OF THE PRINCIPLE SENIOR CIVIL JUDGE MEDCHAL. MEDCHAL MALKAJGIRI DIST AT MEDCHAL
O.S. NO. 45 OF 2015

Between:
Chilikuri Rajaiah, (Died per LRs) and others
.....Petitioners/Plaintiffs

Vs.

B.Sai Kumar Goud and others
.....Respondents/Defendants

NOTICE

To.
Sri. C.Narsimha Charry, S/o. C.Pandu Ranga Chari, Aged about 43 years. Occ:Business, R/o. H.No. 8-1-136, old Bowenplally. Near Hanuman Temple, Secunderabad.
Sri. Pyla Venkata Ramana, S/o Late Pyla Karri Patrudu, Ageda bout 54 years, Oce: Private Service, R/o. H.No. 10-26-161, Fathe Nagar, Hyderabad-500015
...Respondents/Defendantsno.7& 8 Sir.

Please take notice that the plaintiffs had filed suit no. 45 of 2015 in the above suit for pertition and separate possession against by respondent/Defendants in respect of suit house plot bearing no. 82, adm. 200 sq. yards sy. No. 74 and 76, situated at pet basheerabad village, Qutubullapur, Tahsil Mandal, Medchal- Malkajgiri District and the same is posted to 06.11.2023 for your appearance on the file of above mentioned court.

Therefore make it convenient to present either yourself in person or through authorized agent before the above mentioned court at 10.30 A.M. on **06.11.2023** otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)

N.Durga Reddy,
N.Ravinder Reddy.
Advocates.
Counsel for Plaintiffs
R/o. 12-13483/1/3.
St No.1, Tarnaka. Secunderabad,
Cell No. 9246279129

IN THE COURT OF THE HON'BLE III ADDL.DISTRICT JUDGE AT SANGAREDDY
I.A.No.549 of 2021
IN
O.S.No.70of 2018

Between:
Smt. Sallangalla Venkatamma @ Laxmi.
…Petitioner/Plaintiff

AND

Smt. ParvedaVenkatamma & others.
…Respondents/Defendants

To,
1. Rajesh Kumar Agarwal S/o late Sajjan kumar Agarwal, Age: 52 years, Occ. Business,(Resp No. 12)
2. Umesh Kumar Agarwal S/o Late Sajjan Kumar Agarwal, Age: 47 years, Occ: Business, (Resp No. 13)
3. Amitha Agarwal W/o Mukesh Agarwal, Age: 49 years, Occ: House hold, (Resp No. 16)
All are R/o H.No.5-4-141, Rani Gunj, M.G. Road, Secunderabad.

NOTICE

Take notice that, the petitioner/plaintiff filed the LR petition vide I.A.No. 549 of 2021 in O.S.No.70 of 2018 against you and same is stands posted to 20-11-2023 at 10.30 AM., for your appearance before the Hon'ble III Addl.Dist.Judge at Sangareddy. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

//BY ORDER OF THE COURT//

M.SUDHAKAR,
Y.SANJEEVA RAO,
Advocates,
Sangareddy.

PUBLIC NOTICE

The General Public is hereby Informed that our client M/s. Shriram Finance Limited, Mallapur Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Sri K RAM REDDY, S/o. K KISTA REDDY, aged about 63 years, Occupation: FARMER, BR/O, H NO. 2-99, RANGANAYAKA VEEDHI, ALER VILLEGE, YADADRI-BHUVANAGIRI DIST.**, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property

SCHEDUE OF PROPERTY:-

All that the piece and parcel of Flat no.302, in 3rd floor, bearing Municipal No.6-55/2/T302 of 'S.V. NAKSHATRA APARTMENTS', admeasuring 1444 Sft., Plinth area, together with undivided share of land admeasuring 47.65 Sq.Yds.,or 39.83 sq.mtrs., out of total land admeasuring 700 Sq.Yds.,or 585.27 Sq.Mtrs., being constructed on Plot Nos.8 & 9 Parts, in Survay No.51, Situated at Peerzadiguda viilage, under Peerzadiguda muncipality, Medipally Mandal, Medchal-malkajigiri Dist., and total Land bounded by:- **North** : Plot No.7, **South** : Plot No.10, **East** : Neighbour's Land, **West** : 33'-0" Wide Road, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within Five days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE
HYDERABAD.
Mobile No.9963874156

ది ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : బాపట్ల
ఓ.యస్.నెం. 30 / 2006 -
ఇ.పి. నెం. 40 / 2010

ఎదిరి
ముద్దన నాగరాజ కుమారి
భర్త : రాఘవయ్య,
పెదనందిపాడు గ్రామము,
పెదనందిపాడు మండలం,
గుంటూరు జిల్లా.
..... డి.హెచ్.ఆర్.

మరియు

చెన్నుపాటి రంగారావు,
తండ్రి : సుబ్బారావు,
ప్లాట్ నెం. 10, 3వ ఫ్లోర్,
బ్లాక్ నెం. 16, కేంద్రీయ ఉద్యోగ్,
ప్లాట్స్ : బస్ బాడీ బిల్డింగ్ ఎదురు,
యూనిట్ : మియాపూర్, హైదరాబాద్ సిటి సివిల్ కోర్టు, హైదరాబాద్
.....జె.డి.ఆర్.

పై నెంబరు అమలులో జె.డి.ఆర్. అయిన మీకు 66 నోటీసు శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదా ది. 10-11-2023నకు వాయిదా అయి యున్నది. మీరు ఆ రోజు ఉదయం 10-30 గంటలకు స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల డి.హెచ్.ఆర్. కోరిన విధముగా ఆర్డరు ఉత్తర్వులు దయచేసి మిమ్మల్ని ఎక్స్ పార్టీ చేసి పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది : 10-11-2023
స్థలము : బాపట్ల

ఇట్లు
Cell: 986633176
Res-08643-225274
Nallamothu Subba Rao,
B.S.c., B.L, Advocate
D.No.WB 1-19, Raja Sekhara Rao pet, BAPATLA - 522101,
Guntur Dist, A.P.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: WARANGAL
A.R.B.NO: 16/2023

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED.,
Represented by its Foremen,
Hanamkonda Branch,
...Disputant

AND

Koyyada Srinivas & Others
...Opponents

OP.No: 04. Munigala Sudhakar, S/o: Benny, Age: 54 Years, Occu: General Helper Gr.1, Employee ID; 006014, O/o. Joint Manager (Admn), Telangana state tourism development corporation Ltd., Himayathnagar, Hyderabad, R/o: 10-5-825/7, Indralaxminagar, Tukaram gate, Secunderabad.
OP.No: 05. Vakkelli Ravi Kumar, S/o: Shankar, Age: 26 Years, Occu: Junior Lineman, Employee ID; 40009900, O/o. Asst. Engineer Elecl. Operation/TSNPDCL, Narayanagiri, R/o: H.No. 5-44/H, Hummainagar, Mallampalli, Dist. Mulugu.ool, Orus, Warangal, R/o: H.No. 16-1-205, SRR thota, Near durga function hall, Warangal.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money. summon we issued on you, but you failed to received the same. The above dispute is posted **on: 10-11-2023** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits,
Warangal.

IN THE COURT OF THE HON'BLE X ADDL. JUNIOR CIVIL JUDGE. CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 5281 of 2023

Between:-
Vangipuram Site and others
.....Plaintiffs

And

1. The Tahasildar Himayath Nagar Mandal, 2. All Concerned
.....Defendants

To,
D-2 ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs are the Legal Heirs of the Late Vangipuram Ramakrishna S/o.Late.V.Ranga Charlu, Who Died On 14-05-2021 and the suit is stands posted to 20/11/2023. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on **20/11/2023** at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

(BY ORDER OF COURT)

Sd/-
(Kanchi Rajagopal)
Advocates, Hyd.
Counsel for the Plaintiffs

PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt Dasari Sravani W/o Dasari Amarendra Kumar,** has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing her title deeds vide Registered Sale Deed Doct.No.14990 of 2023, dated 17-10- 2023, by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to Smt Dasari Sravani W/o Dasari Amarendra Kumar, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of Plot No-230 admeasuring 253 Sq.yds equivalent to 211.50 Sq.mtrs covered in Sector-II "Imperial Gardens" in Sy no.538,546/E, 553, 557, 561, 563, 567, 592 & 599 Situated at Ravalkole (Village & GP), Medchal (Mandal), Medchal-Malkajgiri District, Telangana State, and Bounded as follows:
NORTH : Plot No-226
SOUTH : 50'wide Road
EAST : Plot No-229
WEST : Plot No-231

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
ఆదివారం | అక్టోబర్ 29 2023 | www.navatelangana.com

గడప గడపకూ బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలుపు కోసం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ ఆధ్వర్యంలో శనివారం గడప గడపకూ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో శ్రీధర్, పెండ్యాల నగేష్, శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, శ్రీమన్నారాయణ, జాహీద్, జగన్, శ్రీరాములు, శ్రీకాంత్ గౌడ్, రమేష్, లిక్కీ ఊర్మిళా రెడ్డి, పటేల్ సునీత రెడ్డి, మారం సుజాత రెడ్డి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు, న్యాయ సేవా సంస్థలకు
వారధిలా పారా లీగల్ వాలంటీర్లు



- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి**

నవతెలంగాణ - చైతన్యపురి

పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు, న్యాయ సేవా సంస్థలకు వారధిలా ఉండాలని రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శశిధర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కొత్తగా ఎంపిక చేయబడిన పారా లీగల్ వాలంటీర్లకు శనివారం శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి శశిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు, ముఖ్యంగా సమాజంలోని బలహీన వర్గాలకు చెందిన వారికి, మానవ గౌరవంతో జీవించే హక్కు గురించి తెలుసుకునేలా, రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా హామీ ఇవ్వబడిన అన్ని హక్కులతో పాటు విధులు బాధ్యతలను నిర్వర్తించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తారు అని చెప్పారు. పారా లీగల్ వాలంటీర్లు వివాదాలు, సమస్యలు, సమస్యల స్వభావాన్ని గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సంస్థల ద్వారా వివాదం, సమస్యలను పరిష్కరించేందుకు వారు మండల న్యాయ సేవా సంస్థ, జిల్లా న్యాయ సేవా సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా సంస్థలను సంప్రదించవచ్చని తెలిపారు. స్థానికంగా ఉన్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు వాలంటీర్లకు సమాచారం అందినప్పుడు వెంటనే పోలీసు స్టేషన్‌ను సందర్శించాలన్నారు. అవసరమైతే సమీపంలోని న్యాయ సేవల సంస్థల ద్వారా అరెస్టయిన వ్యక్తికి న్యాయ సహాయం అందేలా చూడాలని సూచించారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా మాట్లాడుతూ వాలంటీర్లు జిల్లా న్యాయ సేవా సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా సంస్థ నుండి సరైన అధికారంతో జైళ్లు, లాక్-అప్‌లు, సైకియాట్రిక్ హాస్పిటల్స్, చిల్డ్రన్స్ హోమ్‌లు, అబ్జర్వేషన్ హోమ్‌లను సందర్శించాలన్నారు. ఖైదీల న్యాయ సేవా అవసరాలను చూడాలని సూచించారు. బాలల హక్కుల ఉల్లంఘనలు, బాల కార్మికులు, తప్పిపోయిన పిల్లలను, బాలికల అక్రమ రవాణాను సమీప న్యాయ సేవల సంస్థలకు లేదా శిశు సంక్షేమ కమిటీకి నివేదించాలన్నారు. శిక్షణ కార్యక్రమానికి చర్లపల్లి జైలు, చంచల్గూడ జైలు, చంచల్గూడ మహిళా జైలు నుండి ఖైదీలని ప్యారా లీగల్ వాలంటీర్స్‌ని ఎంపిక చేశారన్నారు. ఆ ఖైదీలకు వర్చ్యువల్ గా శిక్షణ ఇచ్చారన్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దీపికా రెడ్డి, విద్యా రెడ్డి, విజ్ఞేంద్ర వర్మ రాథోడ్, రవి తమ సందేశాన్ని పారా లీగల్ వాలంటీర్లకు ఇచ్చారు.

వాహన తనిఖీల్లో పట్టుబడిన నగదు

నవతెలంగాణ - హయత్ నగర్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని హయత్ నగర్‌లో శనివారం వాహనాల తనిఖీలు చేపట్టారు.

ఈ తనిఖీల్లో భాగంగా హయత్ నగర్‌లో వనస్థలిపురానికి చెందిన కోట కృష్ణ నుండి రూ.ఒక లక్ష యాభై వేలు, ఎల్బీనగర్‌లో సరూర్ నగర్ కు చెందిన వెంకటేష్ నుండి రూ.ఏడు లక్షలు, నారాయణ అనే వ్యక్తి నుండి రెండు లక్షల యాభై వేల రూపాయలను పట్టుకుని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

భార్య గొంతు కోసి భర్త ఆత్మహత్యాయత్నం

- **భార్య మృతి.. భర్త పరిస్థితి విషమం**





నవతెలంగాణ - సంతోష్ నగర్

భార్య గొంతు కోసి ఆపై భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఇన్ స్పెక్టర్ ఎస్.మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం... ఎల్బీనగర్ నియోజక వర్గం చంపాపేట డివిజన్ పరిధిలోని ఏఆర్ కాలనీలో స్వప్న అనే యువతి 8 నెలల కిందట తన అన్న హన్మంతు అని.. తాము అన్నా చెల్లెలమని ఓ ఇంటి యజయానికి చెప్పి ఇల్లు అద్దెకు తీసుకున్నారు. హన్మంతు చెల్లెలు దగ్గరకు రాకుండా 3 నెలల నుంచి బయటనే ఉంటున్నాడు. కొన్ని నెలల నుంచి స్వప్న ఒంటరిగానే ఉంటుంది. ఇంటి యజయాని స్వప్నను ఏం పని చేస్తున్నావు అని అడిగాడు. దీంతో ఆమె వర్క్ ఫ్రమ్ హోం చేస్తున్నట్లు తెలిపింది. కొన్ని రోజుల నుంచి స్వప్న వద్దకు ఇతర వ్యక్తులు రావడం గమనించిన ఇంటి యజమాని..వలు మార్లు స్వప్నను హెచ్చరించారు. అయితే నెల కిందట మహేశ్వరం మండలం నాగుల ధోని తండాకు చెందిన కాట్రావత్ గోరి సోమ్లా కుమారుడు ప్రేమ్ కుమార్(రాజు)తో తనకు వివాహం జరిగినట్లు ఇంటి యజమానికి స్వప్న చెప్పింది. శనివారం ప్రేమ్ కుమార్ స్వప్న దగ్గరకు వచ్చి ఆమెను కిరాతకంగా కత్తితో గొంతుకోసి హత్య చేసి..తాను రెండో అంతస్తు నుంచి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పెద్ద శబ్దం రావడంతో ఇంటి యజమాని బయటకు వెళ్లి చూడగా రక్తపు మడుగులో ఆ యువకుడు పడి ఉన్నాడు. అదే సమయంలో ఇద్దరు యువకులు మెట్లు దిగి హడావిడిగా వెళ్లి పోవడాన్ని ఇంటి యజమాని గమనించాడు. వెంటనే ఇంటి యజమాని ఐఎస్ సదన్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇంటిలోకి వెళ్లి చూడగా స్వప్న రక్తపు మడుగులో చనిపోయి ఉంది. వెంటనే ఆమె మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ప్రేమ్ కుమార్ పరిస్థితి విషమంగా ఉంది. ఈ మేరకు సౌత్-ఈస్ట్ డీసీపీ బిరుదు రాజు రోహిత్ రాజు, సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

సీఎం అభ్యర్థిని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తున్న బీసీ నాయకులు

నవతెలంగాణ - సంతోష్‌నగర్

తెలంగాణ రాష్ట్ర సీఎం అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించడం గొప్ప విషయమని మలక్ పేట్ అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ గంగి శెట్టి రాజేష్ అన్నారు. మలక్‌పేట్ నియోజకవర్గం ముసరాంబాగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏదో ఒక మూలన పడి ఉన్న ఓబీసీని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు. యావత్ భారత దేశంలో ఓబీసీ బాగోగులను పట్టించుకున్న ఏకైక ప్రభుత్వం బీజేపీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సురేందర్ రెడ్డి, సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కాపు రవీందర్ రెడ్డి, ముస రాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, జిల్లా బీజేపీ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు రవీందర్ రెడ్డి, హరి గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర, బీజేపీ డివిజన్ అధ్యక్షులు వినోద్ వరిగంటి, ప్రేమ్ కుమార్, కె. దినేష్, రాజు ముదిరాజ్, జిల్లా ఓబీసీ సెక్రెటరీ అరవింద్ గౌడ్, అధ్యక్షులు గణేష్, రాజీవ్, సంతోష్, లక్ష్మణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



పేదల రక్తం తాగుతున్న బీఆర్ఎస్ సర్కార్

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాములు యాదవ్

నవతెలంగాణ - మీర్ పేట్

ఎక్కడా లేని విధంగా ఇంటి పన్నులు పెంచి బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల రక్తం తాగుతుందని మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్ విమర్శించారు. మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడకు చెందిన యువకులు బీజేవైఎం అధ్యక్షుడు ముఖేష్ ఆధ్వర్యంలో శనివారం బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చెరువుల సుందరీకరణ పేరుతో మంత్రి సబితమ్మ అనుచరులు భూ కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఇంటి పన్నులు సగానికి తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించి పాలన సాగించారని, ప్రచార ఆర్భాటం తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో మహేశ్వరంలో బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య, మీర్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నర్సింహ, సిద్దిపేట ప్రభాకర్ రెడ్డి, గడ్డం జగన్, వెంకటరెడ్డి, ఆవుల సత్తయ్య, బచ్చమోనీ నర్సింహ, రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

c m y k

బీసీలపై బీజేపీది కపట ప్రేమ



(మొదటిపేజీ తరువాయి)

ఇటీవల ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించా లేదన్నారు. కేంద్రంలో ఓబీసీలకు నేటి వరకు ప్రత్యేక మంత్రిత్వశాఖ లేదన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉంటే తొలగించార న్నారు. బీజేపీ బీసీ ని సీఎం చేస్తానంటే అమిత్ షా మాటలను తెలంగాణ ప్రజలు నమ్మరన్నారు.

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అగ్రవర్ణ నాయకత్వంలో పని చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లను రాష్ట్రంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు బొంద పెడుతారన్నారు. సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరారు.

లెక్కలేని నగదు సీజ్



(మొదటిపేజీ తరువాయి)

వస్తువులు పట్టుబడు తోంది. శనివారం పోలీస్ అథారటీ ద్వారా 63,42,923 సీజ్ చేయగా ఇప్పటివరకు 42,92,35,562 నగదును సీజ్ చేశారు. ఎఫ్.ఐ.ఆర్ లు 19 నమోదు కాగా ఇప్పటి వరకు 397 నమోదు చేశారు. ఇప్పటి వరకు 4,463 ఆయుధాలను సేకరించగా, 637 కేసులు నమోదయ్యాయి. 1770 బైండోవర్ చేశారు. 796 నాన్ బెయిలేబుల్ కేసులు నమోదయ్యాయి. ఎం.సి.సి కింద పబ్లిక్ ప్రాపర్టీస్ ఇప్పటి వరకు 5182 వాల్ రైటింగ్ తొలగించగా, 73,723 పోస్టర్లు, 26,062 బ్యానర్లను తొలగించారు. ఇదిలావుండగా ప్రైవేట్ ప్రార్టీలలో నేడు 29 వాల్ రైటింగ్ తొలగించగా ఇప్పటి వరకు 1,201 తొలగించారు. ఇప్పటి వరకు 19,779 పోస్టర్లను, 4,955 బ్యానర్లు తొలగించగా, 21,089 విగ్రహాలకు మాస్కులు వేశారు. ఎక్సైజ్ శాఖ ద్వారా శనివారం 6,520 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేయడమైనది.

ఓల్డర్ అండర్ స్టాండింగ్ బ్నిమ్ రచనా శిల్పానికి ఉదాహరణ



నవతెలంగాణ-కల్చరల్

ఓల్డర్ అండర్ స్టాండింగ్ వయసు పెరిగినంచు భయమేల సంపుటి బ్నిమ్ రచనా శిల్పానికి ఉదాహరణ అని ప్రముఖులు ప్రశంసించారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై అక్షజ్ఞ ప్రచురణ సంస్థ నిర్వహణలో ప్రముఖ కార్టూనిస్ట్ హాస్య రచయిత చిత్ర కారుడు బ్నిమ్ జన్మదిన సందర్భంగా ఆయన రచించిన ఓల్డర్ అండర్ స్టాండింగ్ సంపుటి ఆవి ష్కరణ సభ జరిగింది. అతిథులుగా ప్రముఖ జర్నలిస్ట్ వల్లీశ్వర్ , శాస్త్రవేత్త వింజమూరి వెంకట అప్పారావు హస్యనందం సంపాదకుడు రాము, యువ కళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ పాల్గొని బ్నిమ్ నృత్య రూపక రచనలో ప్రతిభావంతుడు అని బాపు రమణ లు మెచ్చిన సున్నిత హాస్య రచయిత కార్టూనిస్ట్ అని వివరించారు.ప్రచురణ ల సంస్థ స్థాపకులు డాక్టర్ విద్యా భార్గవి, డాక్టర్ వెంకట్ లు కార్యక్రమాన్ని నిర్వహించారు

రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచాలి



▸ ఆదేశాలు జారీ చేసిన హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సందీప్ శాండిల్య

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని ,హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సం దీప్ శాండిల్య ఆదేశాలు జారీ చేశారని వెస్ట్ జోన్ డిసిపి జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెస్ట్ జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లోని రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచామని, వారి కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారిపై చర్యలు తీసుకుంటామని ఏర్పాటు చేసిన మీడియా సమావేశం వివరాలు తెలిపారు. రౌడీ షీటర్స్ వలన ఎవరైనా బాధితులు ఉన్న, ఎలక్షన్ సమయంలో ఓటర్లను బెదిరించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మధుర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిల్లా పవన్ అనే రౌడీషీటర్ శుక్రవారం ఎల్లారెడ్డి కూడా ఇంజనీరింగ్ కాలనీలో ఒక ఇంట్లో దౌర్జన్యంగా కిరాయికి ఉంటూ, ఇంటి యజమానిని బెదిరించి ఇల్లు ఖాళీ చేయాలంటే ఐదు లక్షలు ఇవ్వాలని డబ్బులు అడిగిన సంఘటన జరిగిందని ,అదేవిధంగా అతని ఇంటిని పరిశీలించగా రెండు కిలోల గంజాయి లభించిందని,అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు. రౌడీ షీటర్ లను అదుపు చేయుట కొరకు మీడియా సహాయ సహకారాలు కూడా కావాలని, మీ దృష్టికి వచ్చిన ఎలాంటి సంఘటనలు అయినా రౌడీషీటర్ల వలన బాధితులు ఉంటే పోలీసు వారికి తెలియపరచి , సహాయం చేయాలని కోరారు. వివరాలు గోప్యంగా ఉంచుతామని డిసిపి జోయల్ దేవి స్ ఉన్నారు. ఈ సమావేశంలో పంజాగుట్ట ఏసిపి మోహన్ కుమార్ మధుర నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు బ్రేక్ ఫాస్ట్‌తో తంటాలు



- సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహ

నవతెలంగాణ - హయత్ నగర్

మధ్యాహ్న భోజన కార్మికులు బ్రేక్ ఫాస్ట్‌తో నానా తంటాలు పడుతున్నారని సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహ అన్నారు. హయత్ నగర్ మండలంలోని మండల విద్యాధికారి హీర్యా నాయక్‌ను శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికులు అనేక సంవత్సరాలుగా బిల్లులు వచ్చినా రాకున్నా అప్పుల పాలవుతూనే పిల్లలకు మాత్రం వండి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మోయలేని భారంతో పిల్లలకు వండి పెడుతూ ఎట్టి చాకిరి చేస్తున్న వీరికి మూలిగే నక్క పైన తాటికాయ పడ్డ చందనంగా కేసీఆర్ ప్రభుత్వం ఉదయం పిల్లలకు అల్పాహారం పేరుతో ఇడ్లీ, పూరి, పొంగల్, కిచిడి వెజిటేబుల్ బిర్యాని పెట్టాలని మెనూ తీసుకొచ్చిందని వివరించారు. ఒక విద్యార్థికి రూ.10-50 చొప్పున ఇచ్చి టిఫిన్ పెట్టమంటే ఇది ఎక్కడైనా సాధ్యమేనా ప్రశ్నించారు. 500 మంది విద్యార్థులకు పూరీ గానీ ఇడ్లీ గానీ ఉదయం ఎనిమిది గంటలకు ఇవ్వాలంటే వంట మనుషులు, దానికి సరిపడా వంట సామాన్లు గ్యాస్, సొంత ఖర్చులతో వండి పెట్టడం సాధ్యమేనా అని నిలదీశారు. దీనికి సంబంధించి కార్మికులకు మాత్రం ఎటువంటి పారితోషికం లేదన్నారు. ఇదే కాకుండా ఇప్పటికీ జావా పేరుతో విద్యార్థులకు చదువుకునే టైము ఒక గంట పోతుందన్నారు. ఉదయం 9 గంటలకు రావాల్సిన టీచర్లు ఏడు గంటలకే వచ్చి టిఫిన్ ఏర్పాట్లు చేయవలసి ఉంటుందన్నారు. ఇండ్లలో పిల్లల్ని ఎనిమిది గంటల లోపు తయారుచేసి పంపించడం కష్టంగానే ఉంటుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పిల్లల్ని చదువుకోకుండా ఎన్నికల లబ్ధి కోసం బ్రేక్ఫాస్ట్ తీసుకొచ్చి ఓట్లు సంపాదించాలని చూస్తుందని విమర్శించారు. అల్పాహారంలో ఇడ్లీ, పూరి పెట్టమని, మిగతావి వండి పెడతామని దీనికి కూడా సకాలంలో బిల్లు ఇచ్చి ప్రతి నెల రూ.5000 జీతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అల్పాహార పద్ధతి కూడా ఎన్నికల అనంతరం ఉంటుందో లేదో తెలియదన్నారు. అంతేకాదు వీటికి బిల్లులు వస్తాయో లేదో తెలియదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి బిల్లులను వెంటనే విడుదల చేసి మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కనకయ్య, శంకర్, లక్ష్మమ్మ, మంజుల, లావణ్య, స్వరూప, నిర్మలమ్మ, నాగరాణి, ఇందిరా, మంగ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ- సంతోష్ నగర్

మలక్‌పేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. నియోజకవర్గం ఓల్డ్ మలక్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ ఎండీ సైఫుద్దీన్ షఫీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, అధికారులతో కలిసి గ్యారిమీ పండుగ సందర్భంగా శనివారం పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే, కార్పొరేటర్లను మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. తర్వాత పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో స్థానిక మలక్‌పేట నియోజకవర్గం కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, అధి.కారులు, సిబ్బంది కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు, యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు పెద్దపీట వేశాం

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - హయత్ నగర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యమకారులకు పెద్దపీట వేశామని ఎల్బీనగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో 100 మందికి దళిత బంధు ఇస్తే అందులో 11మంది మలిదశ ఉద్యమ కారులకే అవకాశం కల్పించామని అన్నారు. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతీ ఒక్క ఉద్యమకారునికి పార్టీలో ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. రెండో విడతలో మరో 120 మందికి దళితబంధు ఇస్తున్నామని, ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్, ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న, తెలంగాణ ఉద్యమ నేతలు కాచం సత్యనారాయణ గుప్త, కుంట్లూర్ వెంకటేష్ గౌడ్, తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు విజయానంద్, స్టీరింగ్ కమిటీ సభ్యులు మియాపూరం రమేష్, సుర్వి రాజు గౌడ్, సతీష్ యాదవ్, బీరెల్లి వెంకటరెడ్డి, యుగంధర్ శర్మ, రుద్రాల స్వామి, డబ్బికార్ మధు, అడాలయాదయ్య, శ్యాంయాదవ్ పాల్గొన్నారు.

ధూల్‌పేట్‌లో కుస్తీ పోటీలు ప్రారంభం

- మెట్టు సాయికుమార్

నవతెలంగాణ - సిటీబ్యూరో

గోషామహల్ నియోజకవర్గం ధూల్‌పేట్‌లో నిర్వహిస్తున్న కుస్తీ పోటీలను కాంగ్రెస్ నాయకులు మెట్టు సాయికుమార్ శనివారం ప్రారంభించారు.

పర్వేష్ ఆధ్వర్యంలో జరిగిన వీర్ లోదేశ్వర్ రవీందర్ పహిల్వాన్ కేసరి కుస్తీ పోటీలకు విశేష ఆదరణ లభించింది. కుస్తీ పోటీలు తిలకించేందుకు పెద్దసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.



మంగళ్‌హాట్ డివిజన్‌లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ - సిటీబ్యూరో

గోషామహల్ నియోజకవర్గం మంగళ్‌హాట్ డివిజన్ పరిధిలో శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మొగిలి సునీత రావు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలకు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు పథకాలను వివరిస్తూ నియోజకవర్గంలోని మంగళ్‌హాట్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రూ. 2,500, వంటగ్యాస్ సిలిండర్‌కు రూ. 500, రైతు భరోసా ద్వారా ప్రతియేటా రూ.15 వేలు, ఎరువులకు వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలానికి 5లక్షలు, తదితర గ్యారెంటీ పథకాలను అందిస్తామని ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీమ్ కార్డులపై నియోజకవర్గ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | అక్టోబర్ 27, 2023 | www.navatelangana.com

నగరంలో దారి దోపిడీ

- సర్వీస్ నుంచి ఏఆర్ కానిస్టేబుల్ తొలిగింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో దారి దోపిడీకి పాల్పడిన ఏఆర్ కానిస్టేబుల్‌ను రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ పోలీస్ సర్వీస్ నుంచి తొలిగించారు. శనివారం సీపీ తెలిపిన వివరాల మేరకు 2018 బ్యాచ్‌కు చెందిన బళ్లారి శ్రీకాంత్ ఏఆర్ కానిస్టేబుల్ పోలీస్ శాఖలో కార్‌డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 26న అర్ధరాత్రి 12:30గంటల సమయంలో మరో వ్యక్తితో కలిసి ద్విచక్రవాహనంపై పంజాగుట్టకు వచ్చాడు. అదే సమయంలో అటుగా వస్తున్న ఇన్నోవా కారును అడ్డుకున్నారు. తనిఖీల పేరుతో వాహనంలోని వ్యక్తులను బెదిరించారు. కారులోని రూ.18,50,000లను తీసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. ఆందోళనకు గురైన బాధితులు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. విషయం తెలుసుకున్న రాచకొండ సీపీ శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. నిందితుడు మరో ఇద్దరు ముగ్గురు వ్యక్తులతో కలిసి అక్రమ వసూళ్లకు, చట్టవ్యతిరేక పనులకు పాల్పడుతున్నాడని తేలింది. దాంతో క్రమశిణా చర్యల్లో భాగంగా సర్వీస్ నుంచి తొలగించారు. పోలీసు శాఖ ప్రతిష్ట దెబ్బతినే విధంగా ఎవరుప్రవర్తించినా, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ ఈ సందర్భంగా హెచ్చరించారు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



- ఆటో యూనియన్ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్

నవతెలంగాణ-మల్కాజిగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని బీఆర్‌టీయూ మల్కాజిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు బొమ్మకంటి ప్రదీప్ కుమార్ అన్నారు. శనివారం BRTU ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఈ రోజు మల్కాజిగిరి నియోజకవర్గం లోని నేరేడ్మెట్ ఓల్డ్ పీస్ రోడ్డు దగ్గర ఆటో డ్రైవర్లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకొని 20 మంది ఆటో డ్రైవర్లు BRTU ఆటో యూనియన్‌లో చేరడం జరిగింది. నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం ఐదు లక్షల ప్రమాద బీమా గుర్తింపు కార్డులను అందించారు. జరగబోయే ఎలక్షన్లో భారీ మెజారిటీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఆర్ వెంకటేష్ , ఉపాధ్యక్షులు సుమన్, జనరల్ సెక్రెటరీ రాజు, సెక్రెటరీ బబ్లు, ఆర్గనైజర్ సెక్రెటరీ కుమార్, అశోక్, అమర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీకి షాక్... కాంగ్రెస్‌లో భారీ చేరికలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. శనివారం కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో 131 డివిజన్ చెరుకుపల్లి కాలనీ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సుజాత వారి మిత్ర బృందంతో జాకీర్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గాంధీ నగర్ బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి సాయి కిరణ్, సాయి కుమార్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని హన్మంత్ రెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు గ్రాఫ్ పెరుగుతోందాని, ఇటీవల కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం లోకి వస్తే అమలు చేయనున్న 6 గ్యారంటీ లను ప్రకటించిందన్నారు. ఈ ప్రధాన హామీలు ప్రజల్లోకి బాగా వెళ్లాయని, దీనితో కాంగ్రెస్ పార్టీకి సాధారణ ప్రజలతో పాటు ఇతర పార్టీల నాయకులు కూడా ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఈ నెల 29 న భగత్ సింగ్ నగర్‌లో ఎమ్మార్పీఎస్ సదస్సు

- మంద కృష్ణ మాదిగ
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత కోసం నవంబర్ 18 న హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికై ఈ నెల 29న చింతల్ పరిధిలోని భగత్ సింగ్ నగర్‌లో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని, మాదిగ, ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. మల్కాజిగిరి నియోజకవర్గం గాంధీ పార్క్ దగ్గర VHPS జిల్లా అధ్యక్షులు వినయ్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగ, ఉప కులాల ప్రజలకు విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో న్యాయం జరుగుతుందని అన్నారు. అందుకోసం రాజకీయ పార్టీల కోసం పని చేయకుండా జాతి అభివృద్ధి కోసం ఆలోచన చేసి ఉద్యమంలో కలిసి రావాలన్నారు. కనుక ఈ ఎన్నికల సమయంలో పార్టీల చుట్టూ తిరగకుండా ఎస్సీ వర్గీకరణ కోసం నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ గారు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ, MRPS నాయకులు కొలిపాక అనిల్, సురావు గిరిబాబు, బూడిద శేఖర్, బంగారిగాళ్ల నవీన్ VHPS నాయకులు మల్లేష్ , విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లి స్వార్థంతో పార్టీని వీడారు



- మైనంపల్లి ఎదుగుదల కు మేమే కారణం
- మైనంపల్లి కి దమ్ముంటే ఇక్కడ గెలవాలి
- మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, కార్పొరేటర్ మీనా, సునీత

నవతెలంగాణ- మల్కాజిగిరి

స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తన స్వార్థం తో బీఆర్ ఎస్ ను విడిచి పెట్టాడని కార్పొరేటర్ లు,మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ అన్నారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానికేతరుడైన మైనంపల్లికి ఇక్కడ మేమే ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించామని అన్నారు. తన కుమారుడు రోహిత్‌కు పార్టీ టికెట్ ఇవ్వలేదని తన కుమారుని కోసం కన్న తల్లి లాంటి పార్టీని వీడి తనను నమ్ముకున్న అందరిని మోసం చేశాడని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఏ మాత్రం సహకరించలేదన్నారు. ఏ ఒక్క ప్రాజెక్టు తేలేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందించలేదన్నారు. ద్వితీయ శ్రేణి నాయకులను ఎదుగనీయలేదని అన్నారు. దమ్ముంటే నియోజకవర్గ ము లో గెలవాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్లు మర్రి రాజశేఖర్ రెడ్డి ఇచినడబ్బులకు లొంగిపోయారని మైనంపల్లి ఆరోపించడం విడ్డురంగా ఉందన్నారు. మైనంపల్లిని గెలుపుకు ఎన్ని డబ్బులు ఇచ్చారు..? అని ప్రశ్నించారు. ఇది బీఆర్ఎస్ అడ్డ అని ఇక్కడ మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. మైనంపల్లికి డిపాజిట్ దక్కదన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మీనా ఉపేందర్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, మురుగేష్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, జితేందర్ రెడ్డి, నాయకులు శ్రీధర్ గౌడ్, రాము యాదవ్, డోలి రమేష్,కాటమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కళ తప్పిన కులవృత్తులకు జీవం పోసిన కేసీఆర్

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ యువతకు ఉపాధి, నైపుణ్యాలను పెంచేందుకు బీసీ బంధు వంటి సంక్షేమ పథకాలతో కళ తప్పిన కులవృత్తులకు జీవం పోసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపీ వివేకానంద లు అన్నారు. శనివారం కొంపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 129 - డివిజన్ కార్పొరేటర్, ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుపేదలు ఎక్కువగా ఉండే సూరారం డివిజన్లో ప్రతి ఇంటికి సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, డబల్ బెడ్ రూమ్ కేటాయింపు, బీసీ బంధు వంటి సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదంటే అది అతిశయోక్తి కాదని, నాయకులు అంతా కలిసికట్టుగా ఉంటూ మనం చేపట్టిన అభివృద్ధిని దర్వాగా ప్రతి ఒక్క ఓటరుకు తెలియజేసి రానున్న ఎన్నికల్లో విజయడంక మోగించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | అక్టోబర్ 29, 2023 | www.navatelangana.com

ఒఆర్ఎస్ఐ పండ్ల రసాలపై జాగ్రత్త

-డాక్టర్ శివరంజని సంతోష్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



విరేచనాలైనప్పుడు తీసుకునే ఒఆర్ఎస్ఐ పండ్ల రసాల పట్ల జాగ్రత్త వహించాలని శిశు వైద్యురాలు డాక్టర్ శివరంజని సంతోష్ హెచ్చరించారు. శనివారం ఐఎంఏ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ టీ.వీ.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డాక్టర్ అర్జున్, డాక్టర్ శాలినీ, కోశాధికారి డాక్టర్ విజయ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో గాంధీ ఆస్పత్రిలో ఉపిరితిత్తుల క్యాన్సర్ నిర్వహణపై సీఎంఈ నిర్వహించింది. ఈ సందర్భంగా శివరంజని మాట్లాడుతూ ఒఆర్ఎస్ఐ పండ్ల రసాలపై ఒఆర్ఎస్ అని తప్పుదారి పట్టించే లేబుల్ వేస్తున్నారని తెలిపారు. సమావేశానికి 70 మంది వైద్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే... 'కురుమ' కులసోదరుల అభ్యున్నతికి కృషి



- **ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తే తాను కురుమ కులసోదరుల అభ్యున్నతి కి సహాయ సహకారాలు అందిస్తానని కాంగ్రెస్ మల్కాజిగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శనివారం ఆయన వినాయక నగర్ లోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సమావేశానికి హజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మల్కాజిగిరి లోని అన్ని వర్గాల ప్రజలకు తాను చేసిన సేవా కార్యక్రమాలు చూసి రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కురుమ సంఘ సభ్యుల ను మద్దతు కోరారు. తనను గెలిపిస్తే కురుమ సంఘం అభివృద్ధికి తన పూరి సహాయ సహకారా లు అందిస్తానని ఆయన హమీనిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు పథకాలు వివరించి చేతి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు గుంటి భీమ్ రాజ్, స్వామి, అగుర్ల సంపత్, ఎల్లేష్, రాజేయ్య, ఎర్ర లింగం, రాజు, కేదరి, నర్సింహ్ తదితరులు పాల్గొన్నారు.

అసోసియేషన్ సభ్యులతో సమావేశమైన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ వెల్ ఫెయిర్ అసోసియేషన్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశమై రానున్న ఎన్నికల కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే గాంధీ తొడ్పాటుతో ఆల్విన్ కాలనీ డివిజన్‌ను అలాగే వెంకటపాపయ్య నగర్ కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఎమ్మెల్యే గాంధీని ముచ్చటగా మూడోసారి గెలిపించుకోవడానికి మనందరం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. పోలింగ్ బూత్‌లలో ఇన్‌చార్జ్‌లను నియమించే బాధ్యత కూడా మనమే తీసుకుని ప్రతి బూత్ లోను పదిమంది ఇన్‌చార్జ్‌లను నియమించాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కోసం ఇప్పటివరకు ఎంతో కష్టపడ్డారని, ఇకముందు కూడా సీఎం కేసీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలను , అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకువెళ్లి వారికి వివరించే బాధ్యత కూడా మన కార్యకర్తలు తీసుకోవాలని తెలిపారు. మనందరం బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. అదేవిధంగా కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కాలనీని ఇంతగా అభివృద్ధి చేసిన కార్పొరేటర్ ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియచేసారు. కాలనీలో ఇంచుమించు పదిహేను వందల ఓట్లు ఉన్నాయని, మేమందరం ఒకే మాటమీద నిలబడి నిజాయితీగా కారు గుర్తుకె ఓటు వేసి వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీని, బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్, శివరాజ్ గౌడ్, బోయాకిషన్, అంజయ్య యాదవ్, కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ అధ్యక్షులు రాందాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ నరసింహ, పద్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

60 ఏండ్ల నుండి ప్రజల కష్టాలను కాంగ్రెస్ పట్టించుకోలేదు..

- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

నవతెలంగాణ-బాలానగర్



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శనివారం తెలంగాణ గార్డెన్స్ లో జరిగిన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ 60 ఏండ్ల నుండి ప్రజల నీటి కష్టాలను కాంగ్రెస్ పార్టీ ఎందుకు పట్టించుకోలేదన్నారు. పి. జనార్ధన్ రెడ్డి వేల మంది మహిళలతో మంచినీళ్లు కావాలని ధర్నా చేయడం ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేరని, కానీ నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంచినీటి సమస్య తీరిందన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎప్పటికీ మంచినీటికి ఇబ్బంది లేకుండా 9 రిజర్వ ట్యాంకులు నిర్మించుకున్నామని, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మించుకున్నామని గుర్తుచేశారు. అదేవిధంగా భవిష్యత్తులో ఫతేనగర్ లో నూతనంగా అండర్పాస్ నిర్మాణం చేపట్టబోతున్నామని ఇదంతా కూడా కళ్ళ ముందు జరుగుతున్న అభివృద్ధి అని ప్రజలు దీనిని గమనిస్తున్నారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రతి గల్లీ గల్లీకి మంచినీరు, రోడ్లు నిరంతర విద్యుత్తు నేడు అందించగలుగుతున్నామని, ఇదంతా కేసిఆర్ వల్లనే సాధ్యమైందన్నారు. చిన్నప్పటినుండి కూకట్ పల్లి లో పెరిగి ఇక్కడ ప్రజలతో మమేకమైన వ్యక్తినని, ఎలక్షన్లు వచ్చినప్పుడు కనీసం స్థానికులకి టిక్కెట్లు కేటాయించలేని పరిస్థితులు ఇతర పార్టీలకు ఉన్నాయంటే వారి దయనీయ స్థితిని అర్థం చేసుకోవచ్చని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అధిష్టానాలకు ఇక్కడ పనిచేసిన నాయకులు కార్యకర్తలు కనబడటం లేదా అని ప్రశ్నించారు. మళ్లీ అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆశాభవం వ్యక్తం చేశారు. ఒక పార్టీ కులాలు, మతాలు మధ్య భేదాలు సృష్టించే పార్టీ అయితే మరొక పార్టీ సీట్లు కోసం కొట్టుకునే పార్టీయని, వారి పబ్బం కట్టుకోవడానికి చేసే ఈ జిమ్ముక్కులను ప్రజలు నమ్మవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

కూకట్‌పల్లి కాంగ్రెస్ టిక్కెట్ అమ్ముకున్న రేవంత్ రెడ్డి

- **40 ఏండ్లుగా పార్టీ ని నమ్ముకున్న నన్ను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ**
- **ఇంటి ముందు ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీల చింపివేత**
- **కంట తడితో కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా**
- **ఏ పార్టీలో చేరేది త్వరలోనే చెప్తాను గొట్టిముక్కల వెంగల్ రావు**



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు వెంగళ్ రావు, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వెంగళ్ రావు మాట్లాడుతు గత 40 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలు అధించానని కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని హేళన చేసి మాట్లాడినపుడు సైతం ఏ మాత్రం వెనక్కి వెళ్లకుండా కాంగ్రెస్ జెండా వదలకుండా ఉన్నానని అన్నారు. మూడు పర్యాయాలుగా స్థానికులకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదు. అయినా సరే పార్టీ కొరకు పని చేశానని ఈ సారి కూడా బయట వాళ్లకే టికెట్ కేటాయించడంతో కన్నీరు పెట్టుకున్నారు. ఇన్నేండ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న తనకి టికెట్ ఇవ్వలేదు. స్థానికేతరులకు టికెట్ ఇస్తే పార్టీ క్యాడర్ ఉండదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ బాధపడ్డారు. పార్టీ టికెట్ అమ్ముకున్నారని ఆరోపించారు. పీసీసీ రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎలక్షన్‌కి తన ఇంటికి వచ్చి నన్ను గెలిపించాలని అడిగితే పగలు, రాత్రి తేడా లేకుండా కష్టపడి ఆయనను ఎంపీగా గెలిపించాం అని గుర్తు చేశారు. ఎంపీ అయ్యాక వెంగళ్ రావు అన్న నీకె టికెట్ అని హామీ ఇచ్చి మోసం చేసారని తెలిపారు. రేవంత్ రెడ్డి కూకట్‌పల్లి కాంగ్రెస్ టికెట్‌ని అమ్ముకున్నారని చెప్పారు. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీని గెలవకుండా చేస్తా అని అన్నారు. రాజీనామా చేసి రెండు రోజులు తరవాత ఏ పార్టీలోకి చేరేది కార్యకర్తలతో చర్చించి తెలియజేస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు, మహిళా నాయకులు టికెట్ ఇవ్వనందున తన నివాసం ముందు ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీలను ,బ్యానర్ లను చింపి వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ డాక్టర్ సెల్ చైర్మెన్ విశ్వాతేజ రావు, గూడెపు నాగరాజు, సీనియర్ నాయకులు బషీర్, ఫనేందర్, రాజమల్లయ్య, గణేష్, బండారి ప్రవీణ్ గౌడ్, అరుణ్ గోవింద్, సంధ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం డివిజన్ లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి శనివారం వెంకటాపురం డివిజన్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా అల్వాల్ భూదేవి నగర్ వెంకటాపురం డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని ఆయన కలిసి వారి మద్దతు కోరారు. ఈ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన వారు బీఆర్ఎస్ కే తమ మద్దతు ఉంటుందని మర్రి రాజశేఖర్ కే తమ ఓటు అని తెలిపారు. ఈ సమావేశంలో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ నరేష్ కుమా ర్, స్వామి సెక్రటరీ రాజు కుమార్, వెంకటయ్య, షేక్ బాబా, రమేష్, సూర్య, సంఘం సభ్యులు అనిల్ కిషోర్ గౌడ్, శ్రీనివాస్, దేవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

c m y k

15
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com

ప్రజలు టీ.టీడీపీని ఆదరించాలి

మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి సుంకరి వెంకటేష్



నవతెలంగాణ-కీసర

బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసిన తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆదరించాలని మేడ్చల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జి సుంకరి వెంకటేష్ అన్నారు. శనివారం ఆయన అధ్యక్షతనన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని అంతం చేయాలంటే టీడీపీ రావాల్సిన అవసరం ఉందన్నారు. మేడ్చల్ అసెంబ్లీ బరిలో నిలబడడానికి తెలుగుదేశం నుండి అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో టీటీడీపీ అధ్యక్షులు హరికృష్ణ , రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుతాడి రవీందర్ , ఘట్కేసర్ మండల పార్టీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్ , నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండ జంగారెడ్డి , దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు కృష్ణారావు, షామీర్‌పేట్ అధ్యక్షులు రవి కిరణ్‌రెడ్డి , పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి యాది రెడ్డి , పోచారం మున్సిపల్ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, రమణ, బోడుప్పల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం "జై మహా భారత్'

జై మహా భారత్ పార్టీ జాతీయ అధ్యక్షులు భగవాన్ శ్రీఅనంత విష్ణు (ప్రభు)



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు జై మహాభారత్ పార్టీ ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు భగవాన్ శ్రీ అనంత విష్ణు (ప్రభు) చెప్పారు. శనివారం సైఫాబాద్ లోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన రెండో విడత అభ్యర్థుల జాబితా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 50 వేల మంది మహిళలతో భారీ బహిరంగ సభ ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజక వర్గాల్లో మహిళలకు సీట్లు ఇచ్చి గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డు సాధించామన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే సంపూర్ణంగా మద్యపాన నిషేదం, మహిళలకు భూలక్ష్మి పథకం కింద 200 గజాల స్థలం, పావలా వడ్డీకే ఒక లక్ష రూపాయల రుణాలు అందిస్తామన్నారు. 50 రూపాయలకే గోబర్ గ్యాస్, కుల మతాలకు అతీతంగా తమ పార్టీ పని చేస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి పాటు పడతామని ఆయన వివరించారు. రెండో విడత ప్రక టించిన అభ్యర్థుల జాబితా బహదూర్ పురా నియోజకవర్గం నుంచి షేక్ షాహెన్, చంద్రాయణగుట్ట-అనిత మాలీ, యాకత్ పురా-మహి జాబిన్, కార్వాన్-ఎన్.కృపారెడ్డి, సికింద్రాబాద్-నజియా సుల్తానా, ముషీరాబాద్-హేమలత, చార్మినార్-వనజాలత, సనత్ నగర్-జె.ప్రసన్న, నాంపల్లి-సమ్రిన్ ఫాతిమా, కంటోన్మెంట్-చామకూర సుజాత, అంబర్ పేట్-ఫర్హానా బేగం పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నేటి నుండి ఏఐవైఎఫ్ రాష్ట్ర 2వ మహా సభలు



నవతెలంగాణ-హిమాయత్ నగర్.

ఏఐవైఎఫ్ 2వ రాష్ట్ర మహా సభలు నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు హైదరాబాద్, హిమాయత్ నగర్ లోని 'తెరాపంత్ భవన్'లో జరగనున్నాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.'యువజన మహా ప్రదర్శన' నేడు ఉదయం 10 గంటలకు నారాయణగూడ వైఎంసిఏ కూడలి నుండి హిమాయత్ నగర్ లోని తెరాపంత్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభకు మాజీ ఏఐవైఎఫ్ జాతీయ నాయకులు, రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సందోష్ కుమార్, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆర్.తిరుమలై ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి రెండు రోజుల పాటు జరగబోయే మహా సభల్లో ముఖ్య ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు.

మోటార్ సైకిల్స్ దొంగ అరెస్టు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

కొంతకాలంగా మోటార్ సైకిల్స్ దొంగతనం చేస్తూ తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన చేసిన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గత కొన్ని రోజులుగా ఎర్రగడ్డ ప్రేమ్ నగర్ నివసిస్తున్న మహమ్మద్ హలీం తండ్రి మహమ్మద్ షాబుద్దీన్ (26) గత నెలలుగా వివిధ ఏరియాలలో మోటర్‌సైకిళ్లను దొంగతనం చేసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం మహమ్మద్ హలీంను అరెస్టు చేసి అతని వద్ద నుండి మూడు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు వారు తెలిపారు.

ఎర్రగడ్డలో ఎంఐఎం నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను చూసి ఎర్రగడ్డలో పలువురు ఎంఐఎం నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ ఆవ్.స్‌లోఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్‌నగర్‌కు చెందిన షేక్ జావిద్ అధ్వర్యంలో 30మంది సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నజీర్, ఎండి మసూద్, గౌస్, అశ్వాఖాన్, హర్షత్ ఖాన్, మాజి ద్, సయ్యద్,ఉమర్‌మిత్ర బృందం పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దరన్న ప్రపంచస్థాయి ఉద్యమ కళాకారుడు

- బీసీ సాధికారత సంస్మరణ సభలో వక్తలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజా గాయకుడు గద్దరన్న ప్రపంచస్థాయి ఉద్యమ కళాకారుడని, ఆయన ఆప్తమిత్రుడు. సియా సత్ పూర్వ సంపా దకులు జహరుద్దీన్ ఖాన్ సాబ్ అంతే దాతృత్వం గల గొప్ప వ్యక్తి అని సంస్కరణ సభలో వక్తలు అన్నారు. శనివారం హను మాన్ టెకిడిలోని వెనుకబడిన తర గతుల సాధికారత సంస్థ కార్యాలయం హాలులో జరిగిన వారిద్దరి సంస్కరణ సభలో వక్తలు వరి సేవల ను కొనియాడారు. రాజకీయాలకు, వివాదాలకు అతీతంగా జరిగిన ఈ సంస్కరణ సభకు సంస్థ చైర్మన్, మాజీ ఎంపి తూళ్లదేవేందర్ గౌడ్ అధ్యక్షత వహించగా, కవి, సీనియర్ జర్నలిస ఎ. పబ్లికేషన్ ఇన్ ఛార్జి యింద్రవెల్లి రమేష్ సమన్వయకర్త గా వ్యవహ రించి నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలు ఎంత గొప్పగా పోరాడారో, గద్దరన్న పాట కూడా తన బాధ్యత అం తగా నెరవేర్చిందని, ఇక ఖాన్ సాబ్ ఎంతో ఉదాత్తహృదయం గలవారని అధ్యక్ష పలుకుల్లో సభా ధ్యక్షులు గౌడ్ అన్నారు. మాభూమి, రంగులకల, దాసి వంటి కళాత్మక సినిమాలు తీసిన దర్శకులు బి.నరసింగరావు మాట్లాడుతూ... తాను మిత్రులతో కలిసి స్థాపించిన 'ఆర్ట్ వర్స్ ' ద్వారా గద్దర్ పరిచయం ఏర్పడి ందని, క్రమ క్రమంగా ఆ యన ఎదిగిన క్రమం ఇప్పటికీ కళ్లలో మెదులుతోందని చెప్పారు. బౌద్ధ ఉపాసకులు, రిటైర్డు డిజిపి ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ.. దేశంలో క్లిష్ట పరిస్థితులు నెలకొన్న ప్పుడు గద్దర్‌కు నా వంతు నేను సాయంచేయగలిగాననే తృప్తి ఉందని, ఆయన గొప్ప కళాకారు డని తెలిపారు. దళితనేత డాక్టర్.జెబిరాజు, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బిఎస్ రాములు, విశ్వజన క ళాకారుడు డాక్టర్ మాస్టర్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ఢిల్లీ యూనివర్సిటీ విశ్రాం త ఆచార్యులు ఐ.తిరుమలి, గద్దరన్న అభిమాన సంఘం అధ్యక్షులు సిఎల్ యాదగిరి, మానవహ క్కుల వేదిక నేత జీవన్ కుమార్ గద్దర్ తోనూ, ఖాన్సాబోనూ తమ అనుబంధాన్ని జ్ఞాపకాలను పంచుకున్నారు. మధ్య మధ్యలో గద్దరన్న పాటలతో సాగిన కార్యక్రమంలో గద్దర్ కుటుంబసభ్యుల ఎ ఖాన్ సాబ్ కుటుంబసభ్యులు పాల్గొనగా, బౌద్ధఉపాసకులు హరినాథ్ సభను బౌద్ధ సాంప్రదాయంలో ప్రారంభించారు. సభ ప్రారంభించేముందు ప్రముఖులు, శ్రోతలు. గౌతమబుద్ధుడి విగ్ర హం ముందు కొవ్వొత్తులు వెలిగించి, మహాత్మాపూలే, సావిత్రీబాయి పూలే, డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి వారికి గౌరవ వందనాలు తెలుపుకున్నారు.

మోసాల మాయల పార్టీ బీఆర్ఎస్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి

సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బద్రమోని పురుషోత్తం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో అన్ని రకాలుగా ప్రజలను మోసం, మాయ చేసిన బీఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సోష లిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బద్రమోని పురుషోత్తం శనివారం ఒక ప్రకటనలో ప్రజలకు సూచిం చారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ వంటి బూర్జువా పార్టీలు ఓటర్లను బిచ్చగాళ్లుగా మర్చి అధికారంలోకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయని, బూర్జువా పార్టీలు ఓటుకు ఇచ్చే వెయ్యో, రెండువేలో ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను నిలువునా దోచుకుంటున్నాయని, ఇది ప్రజలు గమనించాలని కోరారు. సీఎం కెసిఆర్‌కు కుటుంబ సభ్యుల సంక్షేమం తప్ప ప్రజా సంక్షేమం కనపడదని, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ, ఉద్యోగ కల్పనా, నిరుద్యోగ భృతి, బీసీల సాధికారతపై ఇచ్చిన ఏఒక్క హామీని సీఎం కేసీ ఆర్ అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరో పించారు. సీఎం కెసిఆర్ ఎన్నికల్లో వాగ్దానాలు చేయడం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని తుంగలో తొక్కడం పరిపాటిగా మారిందని విమర్శించారు. గతంలో ఇచ్చిన వాగ్దానాలు ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీ నెరవేర్చలేదని, రైతు బంధు సామాన్య రైతులకు అందడం లేదని, రైతు బంధుతో భూస్వాములే లబ్ది పొందుతున్నారని, ఎక్కువగా వ్యవ సాయం చేసే కౌలు రైతులకు మాత్రం మొండి చెయ్యి లభిస్తుందని ఆవే దన వ్యక్తం చేశారు. దళిత బంధు, బీసీ, మైనారిటీలకు లక్ష ఆర్థిక సహా యం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు దక్కిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని బీఆర్ ఎస్ పార్టీని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తరిమి కొట్టాలని సూచిం చారు. రాష్ట్రంలో బీజేపీ విభజన రాజకీయాలు సృష్టించి ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తులతో కలసి వివిధ రకాల కుట్రలు పన్ని అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. తెలంగాణ తమ ఉనికి కాపాడుకోవడానికి బీజేపీ, ఎంఐఎం పార్టీలు హిందూ ముస్లింలకు తగాదాలు పెట్టి ఓట్లు పొందేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసిన బీఆర్ఎస్, మతతత్వ పార్టీలైన బీజేపీ, ఎంఐఎం పార్టీల నుండి ముందుకు వచ్చే నాయకులను నిలదీసి, ఓటుతోనే ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, హక్కుల పరిరక్షణకై వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, ఐక్య కమ్యూనిస్టులతో పాటు సామాజిక న్యాయం కోసం నవ సమాజ నిర్మాణ సాధన కోసం బహుజనులకే రాజ్యాధికారం కోసం కంకణం కట్టుకొని పోటీలో వస్తున్న సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థులను గెలిపించాలని యావత్ తెలంగాణ ప్రజానీకానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

16
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | అక్టోబర్ 29, 2023 | www.navatelangana.com



బడంగ్ పేట్ మాజీ ఉప సర్పంచ్ పెద్దబావి వెంకట్ రెడ్డి అశృత నివాళి.మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపాల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దబావి వెంకటరెడ్డి శుక్రవారం రాత్రి పరమపదించారని తెలిసి బడంగ్ పేట్ లోని వారి స్వగృహంలో పార్థివ దేహానికి నివాళులర్పించి మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నవతెలంగాణ-బడంగ్‌పేట్

అభివృద్ధి పనులు చూసి...
'చేతి' గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవ తెలంగాణ -నేరేడ్ మెట్:

చేసిన అభివృద్ధి పనులు చూసి ప్రతి ఒక్క రూ రాబోయే ఎన్నికల్లో 'చేతి' గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కోరారు. శనివారం ఆయన, మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్‌తో కలిసి 135 డివిజన్ వెంకటాపురం,మారుతి నగర్ ఆర్.బి.ఐ కాలనీ, ప్రోడెన్షియల్ బ్యాంక్ కాలనీ, గాయత్రీ కాలనీలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను కలిసి, ము కాలనీ ల సమగ్రాభివృద్ధి కోసం చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించా లని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం లో వచ్చేది కాంగ్రెస్ ప్రభు త్వమే అన్నారు.మల్కా జిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మీ సమస్యలన్ని పరిష్కారం చేస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్ రమేష్, కృష్ణ గౌడ్, లక్ష్మీ కాంతరెడ్డి, రఘునాధ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





శ్రీరాములు యాదవ్ కోసం ఆడపడుచులుఇంటింటికి వెళ్లి ప్రచారం.మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ కు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని 9,27వ డివిజన్ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్,తోట శ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం చేస్తూ ఆడపడుచులు అండగా నిలిచారు. పలు డివిజన్ల నుంచి స్వచ్ఛందంగా తరలి వచ్చి నాదర్ గుల్ 9వ డివిజన్ లో కార్పొరేటర్ నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఏ ఇంటికి వెళ్లిన మహిళలు.. బీజేపీకి ఓటు వేసి అందెల శ్రీరాములును అత్యధిక మేజార్టీతో ఓట్లు వేసి విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ప్రతీ కార్యకర్త, నాయకులు తామే అభ్యర్థి అన్నట్లు కష్టపడతామని మహిళా మోర్చా నాయకురాలు నివేదిత తెలిపారు. ఈ ప్రచారంలో అందెల శ్రీరాములు కుటుంబ సభ్యులు, గడ్డం మమతారెడ్డి, సుష్మారెడ్డితోపాటు ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-బడంగ్ పేట్

సొంత ఖర్చులతో శస్త్ర చికిత్స చేయించిన వడ్డేపల్లి



- బాధితురాలికి అండగా వడ్డేపల్లి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

నిస్సహాయ స్థితిలో ఉన్న మహమ్మద్ గోరి అనే అమ్మాయికి సొంత అన్నలా అండగా ఉండి ఆసుపత్రి ఖర్చులు భరించి వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆదుకున్నారు. 2023 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అన్ని పార్టీల నేతలు ఎన్నికల ప్రచారం హడావిడిలో, టికెట్ల విషయంలో బిజీగా ఉంటే, కూకట్ పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాత్రం ప్రజా శ్రేయస్సు తన సంక్షేమంగా భావిస్తూ, గత వారం ఫతేనగర్ డివిజన్‌లో పాదయాత్ర నిర్వహిస్తుండగా, బ్రతుకుపై ఆశలు వదిలేసుకుని నిస్సహాయ స్థితిలో ఉన్న మహమ్మద్ గోరి అనే నిరుపేద అమ్మాయి యొక్క పరిస్థితిని చూసి, మనసు చలించిపోయాడు. తన మనోధైర్యాన్ని చూసి జీవితంపై తనకు ఉన్నటువంటి ఆశలను నిజం చేయాలని దృడ సంకల్పంతో, క్షణం కూడ ఆలోచించకుండా ఆ అమ్మాయి ఆపరేషన్‌కి అయ్యే రూ. 15 లక్షలు తాను బరిస్తానని వారి కుటుంబ సభ్యులకు తెలియజేసి, అక్టోబర్ 18'వ తేదీన అమోర్ హాస్పిటల్ లో చేర్పించి శస్త్రసికిత్స చేయించారు. నిన్న 12 గంటలపాటు నిర్వహించిన ఆపరేషన్ విజయవంతంగా పూర్తయిందనే విషయం తెలుసుకున్న వడ్డేపల్లి ఎన్నికల సమయంలో తనకు ఉన్న పనులన్నిటిని పక్కనపెట్టి తనపై బరోసా పెట్టుకున్నటువంటి ఆ అమ్మాయిని చూడటానికి అమోర్ హాస్పిటల్‌కి వెళ్లి, బాధితురాలిని పరామర్శించారు. వెళ్ళగానే గోరి మొహమ్మద్ రాజన్నను చూసి కంటతడి పెడుతూ ఈరోజు నేను ఇక్కడ ఉండడానికి కారణం మీరే అన్న నేను ఇంక బ్రతికున్నానంటే మీ దయనే అంటూ వడ్డేపల్లికి కృతజ్ఞతలు తెలియజేసింది.

బీజేపీ మల్కాజిగిరి టికెట్ ఇస్తే గోపు రమణారెడ్డిదే విజయం

నవతెలంగాణ- నేరేడ్‌మెట్

మాజీ సైనికుడు,బీజేపీ మల్కాజిగిరి నియోజక వర్గం సీనియర్ నాయకుడు గోపు రమణా రెడ్డికి ఈ సారి పార్టీ అధిష్టానం టికెట్ ఇస్తే ఆయన గెలిచే అవకాశం ఉందని కార్యకర్తలు చెబుతున్నారు. అంకిత భావం ,క్రమశిక్షణ తో పని చేస్తూ ప్రజలకు సేవలందించిన మంచి వ్యక్తి అని మల్కాజిగిరి నియోజక వర్గంలో ప్రతి ఒక్కరూ ఆయన గురించి చెబుతుంటారు. ఈసారి మల్కాజిగిరిలో ఆయనకి బీజేపీ అధిష్టానం టికెట్ ఇచ్చి బరిలో నిలిపితే సునాయసంగా బీజేపీ గెలుస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. గోపు రమణారెడ్డి సైనికుడిగా పదవి విరమణ అనంతరం భారతీయ జనతా పార్టీలో చేరి, పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో ఆయన చురుకుగా పాల్గొంటున్నారు. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషది పరియోజన స్కీమ్ లో భాగంగా ప్రధానమంత్రి జన్ ఔషధీ కేంద్రాలు విరివిగా ఏర్పాటు చేసి ప్రజలకు 50 నుండి 90 శాతం తో అతి తక్కువ ధరలకే మందులు అందించారు. ఎల్లవేళలా ఆయన ప్రజలకు అందు బాటులో ఉంటూ అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టడం విశేషం. ఎప్పటికప్పుడు ప్రజలలో చైతన్యం, ఉత్తేజం నింపుతూ బీజేపీ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేశారు.అందరికీ ఆమోద యోగ్యుడైన గోపు రమణారెడ్డినే ఈసారి మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిపితే విజయం ఖాయంగా కనిపిస్తోంది. పోటీలో ఉన్న ప్రధాన, పార్టీల అభ్యర్థుల కన్నా, గోపు రమణారెడ్డికి గెలిచే అవకాశాలు ఎన్నో ఉన్నా యని బీజేపీ కార్య కర్తలు అంచనా వేస్తున్నారు. మల్కాజిగిరి నియోజక వర్గంలో సుమారు 60 వేలకు పైగా మాజీ సైనిక కుటుంబాలు ఉండటం, ఆయనకు టికెట్ ఇస్తే వారంతా బీజేపీ పక్షాన ఉంటారని తెలుస్తోంది. పీఎం జన ఔషధ



కేంద్రాల ద్వా రా 75 వేలకు పైగా లబ్ధి దారులు మద్దతు రమణారెడ్డి కే ఉంది. పార్టీ నాయకుల అందరితో కలిసి మెలిసి పోయే స్వభావం, నాన్ కాంట్రవర్సీ వ్యక్తిగా ముద్ర ఉన్న గోపు రమణారెడ్డికి బీజేపీ టికెట్ వస్తే బీఆర్ ఎస్ ,కాంగ్రెస్ అభ్యర్థులకు గట్టి పోటీ ఇస్తారని కార్యకర్తలు భావిస్తున్నారు. మల్కాజిగిరి నియోజక వర్గంలో గోపు రమణారెడ్డి అంటే తెలియని వారు ఉండరంటారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓసి సామాజిక వర్గానికి టిక్కెట్ ఇవ్వడం వల్ల వారి ని ధీటుగా ఎదు ర్కొనే సత్తా ఈయనకే ఉందని అంటున్నారు ఆయన అనుచరులు. రెడ్డి సామాజిక వర్గం నేత , అంగ , ఆర్థిక బల మున్న గోపు రమణారెడ్డికి టికెట్ ఇస్తే ఆయన గెలుపు కు కలిసి వస్తుంది. ఆయనకు ఈసారి బీజేపీ అధిష్టానం మల్కాజిగిరి నుంచి టికెట్ వస్తే నాయకులు, కార్యకర్తలు బీజేపీ విజయం కోసం మరింత శ్రమించి గెలిపిస్తారని మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు అనుకుటున్నారు.

అభివృద్ధి చూసి 'బీఆర్ఎస్'ను గెలిపించండి

- మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ- నేరేడ్‌మెట్



సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలే 'బీఆర్ఎస్' ను గెలిపించాలని ఆ పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ,ఎంబీసీ చైర్మెన్ నందికంటి శ్రీధర్ తో కలసి మల్కాజ్గిరి నియోజక వ ర్గం వినాయక్ నగర్ 137 వ డివిజన్ పరిధిలో సీనియర్ నాయకుడు బద్దం పరుశు రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాకతీయనగర్, శివ గౌరీ ఎంక్లేవ్, చంద్రగిరి కాలనీ, సాయినగర్ కాలనీలలో ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం మర్రిరాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే మల్కాజిగిరిని మోడల్ నియోజక వర్గంగా మారు స్తానన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు చంద్ర మౌళి, శ్రీదేవి, అరుంధతీ, బద్రి నారాయణ, ఫరీద్, బాలకృష్ణ గుప్తా, సురేష్, శ్రీను, ఉమేష్, గోపాల్, సాయిసాగర్, వెంకటేష్, జోసెఫ్,సత్యలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

c m y k